ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

మంగళవారం 11, ఫిబ్రవరి 2025 16 పేజీలు



9వ పేజీలో...

## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

# ఇరుక్కున్న.. ఇంజనీర్లు



2వ పేజీలో...

అశ్వారావుపేట-ప్రభాతవార్త

పిఆర్ ఇంజనీర్లు ఇసుక కుంభకోణంలో ఇంచక్కా ఇరుక్కున్నారు. జాతీయ ఉపాధిహామీ పథకంలో మొన్నీమధ్య వేసిన సిసి రహదారుల అవసరాలకు వాగుల్లోని ఇసుకను తోడేసి చిక్కుల్లో పడ్డారు. కొందరు ప్రముఖులు ఇదే ఆరోపణపై సమస్త ఆధారాలతో సహా నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్లో ఫిర్యాదు చేయడానికి రంగం సిద్ధం చేస్తున్నారు. ఆ రోడ్లు వేసేప్పుడు పెద్దసంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా జరిగిన ఇసుక సమీకరణకు సంబంధించి ఫొటోలు, వీడియోలను దీనికి జతచేసి మరీ కంప్లయింట్ చేయనున్నారు. అవి ప్రభుత్వ నిర్మాణాలైనా సరే, కనపడ్డ వాగుల్లోనుంచి ఎవరిష్టంవచ్చినట్లు వాళ్లు శ్యాండ్ ఎక్స్‌ట్రాక్షన్ చేసిపారేయడానికి చట్టాలు అంగీకరించవనే కనీస అవగాహన లేని ఈ శాఖల ఇంజనీర్లకు ఇప్పుడు పెద్ద ఎదురు దెబ్బతగలబోతున్నది. పూర్తివివరాలు చాలా ఆసక్తికరంగా ఉంటాయి. అవేంటో చూద్దాం.

- సుప్రీంకోర్టు ఆదేశాలు బుట్టదాఖలు
- ఎన్‌జిటి మార్గదర్శకాలు మంటకలిశాయి
- పర్యావరణ అనుమతిలేనిదే ఇసుక తోడరాదు
- టిఎస్ఎండిసి కి కూడా ఆ అధికారం లేదు
- పిఆర్ పై గ్రీన్‌ట్రిబ్యునల్లో ఫిర్యాదుకు రంగం సిద్ధం
- ట్రాక్టర్ల వీడియోలతో సహా ఫైలింగ్
- హడలిపోతున్న అధికారులు




2వ పేజీలో...

## పిఏసిఎస్‌లకు 'ప్రత్యేకమా... కాలపరిమితి పొడగింపా..?

- 14న ముగియనున్న 'సహకార' పాలకవర్గాల గడువు
- ఆరునెలల వరకు ఎన్నికలు అనుమానమే
- పదవీకాలం పొడగించాలని కోరుతున్న చైర్మన్‌లు
- స్పెషలాఫీసర్‌ల నియామకానికి అధికారులు కసరత్తు

నేలకొండపల్లి, ప్రభాతవార్త


అన్నదాలకు సాగుపరమైన సేవలను అందిస్తూ క్షేత్రస్థాయిలో అండగా నిలుస్తున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పిఏసిఎస్)ల పాలకవర్గం గడువు ఈ నెల 14వ తేదీతో ముగియనున్నది. వీటికి ఇప్పట్లో ఎన్నికల నిర్వహణ జరిగే అవకాశం కనిపించడం లేదు. పంచాయతీ, మండల,

# మార్కెట్‌కు పోటెత్తిన.. ఎర్ర బంగారం

### సుమారు లక్ష బస్తాలు రావడంతో మార్కెట్‌కు కళ

ఖమ్మం ప్రభాతవార్త, ప్రత్యేక ప్రతినిధి : ఎండుమిర్చి ఖమ్మం మార్కెట్‌కు పోటెత్తింది. రెండు రోజుల విరామం తర్వాత సోమవారం మార్కెట్ ప్రారంభం కావడంతో కుప్పలు తెప్పలుగా మిర్చి మార్కెట్ కు చేరింది. లక్ష బస్తాలు మిర్చి మార్కెట్ కు రావడంతో మార్కెట్ కళకళలాడింది. ధరలు పెరగాలంటూ అనేక ధర్నాలు చేసిన క్వింటా మిర్చి ధర 14వేలు దాటలేదు. ధరలు గిట్టు బాటు కాకపోవడంతో రైతుల కళ్ళలో నిరాశ గూడు కట్టుకుంది. మిర్చి విదేశాలకు ఎగుమతులు లేకపోవడంతో ధరలు పెరిగే అవకాశం లేదని మార్కెట్ వర్గాలు చెబు తున్నాయి. ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో సోమవారం ఎండుమిర్చి పెద్ద ఎత్తున వచ్చి చేరింది.

- క్వింటా రూ . 14000 దాటని ధర
- రైతుల కళ్ళలో నిరాశ
- ఎన్ని ధర్నాలు చేసినా పెరగని ధరలు



9వ పేజీలో...




# పోలీస్ జట్టుకే వార్త కప్

### విజయవంతంగా 'వార్త' క్రికెట్ టోర్నమెంట్

2వ పేజీలో...

# ఇరుక్కున్న ఇంజనీర్లు

(మొదటి పేజీ తరువాయి..)

### పర్యావరణ అనుమతులు అనివార్యం : గ్రీన్ ట్రిబ్యునల్

ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగే ఏ సివిల్ వర్కులకైనా ఇసుక సేకరణకు పర్యావరణ అనుమతులు అనివార్యమని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పు చెప్పింది. 21.05.2024 తేదీనే అంటే ఈమధ్యనే ఇది వెలువడిందనే విషయాన్ని గమనించాలి. ఎన్.జగదీశ్వరరావు వర్సెస్ స్టేటాఫ్ తెలంగాణా కేసులోనే ఇలాంటి పర్యవసానం ఎదురుకావడం విశేషం. ఇందులో 100మందికి పైగా ప్రతివాదులు వివాదాన్ని ఎదుర్కొన్నారు. పెదపల్లి జిల్లాలోని మన్నేర్ రివర్ నుంచి ప్రతీరోజూ 300 కి పైగా భారీ ట్రక్కులతో ఇసుక తరలిపోతున్న ఉదంతంమీద కేసు నమోదయింది. ఇంకోటేమంటే ఈ సేకరణ మొత్తం ప్రభుత్వ సివిల్ వర్కుల అవసరాలకోసమేననే విషయాన్ని అశ్వారావుపేట పిఆర్ వారు గుర్తుంచుకోవాలి. పైగా తెలంగాణా స్టేట్ మైనింగ్ డెవలెప్మెంట్ కార్పొరేషన్ (టిఎస్ఎండిసి) వారినుంచి కాంట్రాక్టర్లు అనుమతులు తీసుకునిమరీ ఇంతపెద్దమొత్తంలో ఇసుకను సేకరిస్తున్నారు. ఐనా సరే కొందరు వ్యక్తులు ఎన్జిటి చెన్నయ్ బెంచ్మీద సవాల్ చేశారు. కేంద్ర ప్రభుత్వ స్థాయినుంచి ఎన్విరాన్మెంట్ క్లియరెన్స్(ఇసి) పొందకుండానే, తెలంగాణా మైనింగ్ కార్పొరేషన్ ఇసుక తవ్వకాలకు ఎలా అనుమతిస్తుందని నిలదీయగా, ఎన్జిటి కూడా ఈ వాదనతో ఏకీభవించింది. జస్టిస్ సత్యగోపాల్ కొర్లపాటి, జస్టిస్ పుష్పసత్యనారాయణలు తీర్పు చెబుతూ.,ఇసి అనుమతులు లేకుండా టిఎస్ఎండిసి కి ఇసుకతవ్వకాలకు అనుమతులిచ్చే అధికారం లేదని, అందువల్ల రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లకు దీనిపై స్పష్టమైన గైడ్లైన్స్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. ఈలాంటి స్థితిలో అశ్వారావుపేట సిసి రహదారులకు పెద్దఎత్తున ట్రాక్టర్ల ద్వారా పగలూ రాత్రీ ఇసుకని తోడేసినట్లు పక్కాగా ఆధారాలున్నాయి. ఇందుకు కనీస అనుమతుల దరఖాస్తులు కూడా ఇంజనీర్లు పెట్టలేదు. ఇప్పుడు ఎన్జిటికి వీరిపై ఫిర్యాదు వెళితే ఎలా సమర్థించుకుంటారో చూడాలి.

### అక్రమ ఇసుక తవ్వకాలను ఉపేక్షించొద్దు : సుప్రీం ధర్మాసనం

ఈ ఎన్జిటి తీర్పు నేపథ్యంలో ఏడు మాసాల తర్వాత అంటే 04.12.2024న భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కూడా ఇదే చెప్పింది. ఇంతకన్నా తీవ్రంగానే స్పందించింది. ఎన్విరాన్మెంట్ప్లాన్ అండ్ క్లియరెన్స్ వారి అనుమతి లేకుండా దేశంలో ఎక్కడైనా, ఎవర్నయినా, అవి ప్రభుత్వాంగాలైనా ఇసుక తవ్వకాలను అడ్డుకోవాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ఖన్నా, జస్టిస్ సంజయ్కుమార్ ల ధర్మాసనం చాలా సీరియస్గా ఆదేశించింది. నిర్ణీత అనుమతులు లేకుండా దేశంలో ఏమూలన ఇసుక తవ్వకాలను ప్రోత్సహించినా అది ఖచ్చితంగా పర్యావరణ విధ్వంసమేనని (ఎన్విరాన్మెంటల్ హావోక్) అని సీరియస్గా వ్యాఖ్యానించారా గౌరవ న్యాయమూర్తులు. ఎం అలగర్స్వామి అనే తమిళియన్ సుప్రీంకోర్టులో ఈ అంశం మీద ప్రజాప్రయోజనాల వ్యాజ్యం దాఖలు చేయగా, ఆయన తరపున ప్రఖ్యాత న్యాయవాది ప్రశాంత్భూషణ్ వాదించారు. ఎన్విరాన్మెంట్ ఇంపాక్ట్ ఎసెస్మెంట్ (ఈఐఎ) వారి అనుమతి లేకుండా ఎక్కడా ఇసుక సేకరణ చేయరాదని, తద్వారా పర్యావరణ విధ్వంసాన్ని అదుపుచేయాలన్నారు. అంతేకాదు జిల్లా స్థాయిలో కలెక్టర్లు, ఇతర సిబ్బంది ఈ విధ్వంసాన్ని అడ్డుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, దీనివల్ల లోకల్శ్యాండ్ మాఫియాలు పేట్రేగిపోతున్నాయని వ్యాఖ్యానించడం గమనార్హం. ఇసుక తవ్వకాలు-రవాణా అంశంలో జాతీయ స్థాయిలో ఏవైతే మార్గదర్శకాలు అమలులో ఉన్నాయో, అవన్నీ తప్పకుండా పాటించేలా రాష్ట్ర ప్రభుత్వాలు తమ యంత్రాంగానికి ఆదేశాలివ్వాలని కూడా సుప్రీం స్పష్టంచేసింది. ఇన్ని తీర్పులుండగా అశ్వారావుపేట పిఆర్ విభాగం అడ్డగోలుగా వ్యవహరిస్తే వీళ్ళకి ప్రత్యేక చట్టమేదైనా ఉంటుందా అనేది ఇప్పుడు ప్రధాన ప్రశ్న. చూద్దాం ఎన్జిటిలో ఫిర్యాదులు నమోదైతేనే అనుభవం కూడా వస్తుంది.

# పిఏసిఎస్లకు 'ప్రత్యేకమా... కాలపరిమితి పొడగింపా..?

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లా పరిషత్ల మాదిరిగానే ప్రత్యేకాధికారుల పాలన అనివార్యం కానున్నట్లు తెలుస్తోంది. అయితే, ప్రభుత్వం పిఏసిఎస్ల పాలకవర్గాల గడువు పొడగిస్తుందా లేక ప్రత్యేకాధికారుల పాలనకు గ్రీన్సిగ్నల్ ఇస్తుందా అనేది సర్వత్రా ఆసక్తికరంగా మారింది. ఇదిలా ఉంటే సొసైటీల ప్రత్యేకాధికారుల నియామకానికి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని సహకారశాఖ అధికారులు కసరత్తు చేస్తున్నట్లు తెల్సింది. గత 2020 ఫిబ్రవరి 14వ తేదీన అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించింది. సొసైటీల పరిధిలో ఎన్నికైన చైర్మన్లతో అదే నెల 25న డిసిసిబి, డిసిఎంఎస్ చైర్మన్, వైస్చైర్మన్ పదవులకు ఎన్నికలు నిర్వహించారు. పలువురు డైరెక్టర్లను సైతం ఎన్నుకున్నారు. ఈ పాలకవర్గాల గడువు ఈ నెల 14వ తేదీలో ముగియనున్నది. సాధారణంగా సొసైటీల కాలపరిమితి ముగిసే ఆరు నెలలు ముందుగానే ప్రభుత్వం ఎన్నికల ప్రక్రియ చేపడుతుంది. గడువు వరకు పూర్తి చేసేది. అయితే, ప్రస్తుతం వీటి నిర్వహణ పై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహించే పరిస్థితి కూడా కనిపించడం లేదు. దీంతో ప్రత్యేకాధికారుల పాలన అనివార్యంగా మారింది. అయితే, పలువురు అధికార పార్టీ డిసిసిబి, డిసిఎంఎస్ చైర్మన్లు తమ పదవీకాలాన్ని పొడగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు తెల్సింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పాలకవర్గాల గడువును పొడగిస్తుందా లేక ప్రత్యేకాధికారుల పాలనకే ఆసక్తి చూపుతుందా అనే విషయం ఆసక్తికరంగా మారింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో డిసిసిబి ఒకటి, డిసిఎంఎస్ ఒకటి ఉండగా మొత్తం సహకార సంఘాలు 107 ఉన్నాయి. వీటిలో ఖమ్మం జిల్లాలో 76 సంఘాలు, భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో 31 సంఘాలు ఉన్నాయి. ఆయా సంఘాల పరిధిలో దాదాపు మొత్తం 3లక్షల మంది సభ్యులు ఉన్నట్లు తెల్సింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు రైతులకు సాగువరంగా అవసరమైన ఎరువులు, విత్తనాలు, పంట రుణాలను క్షేత్రస్థాయిలో అందజేస్తూ వారికి అండగా నిలుస్తున్నాయి. ఇవన్నీ ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ (డిసిసిబి), జిల్లా కేంద్ర సహకార మార్కెటింగ్ సొసైటీ (డిసిఎంఎస్) ఆధ్వర్యంలో రైతులకు సేవలు అందిస్తున్నాయి. ప్రత్యేక పాలనకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఇంకా ఎలాంటి ఆదేశాలు అందలేదు. అయితే, పంచాయతీ, మండల, జిల్లా పరిషత్లకు ప్రభుత్వం ఇప్పటికే స్పెషలాఫీసర్లను నియమించిన సంగతి తెల్సిందే. సహకార సంఘాలకు సైతం అదే మాదిరిగా ప్రత్యేకాధికారుల పాలనకే మొగ్గు చూపే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఆయా సహకారశాఖ అధికారులు కసరత్తు ప్రారంభించారు. ఎంపిడివో, తహసీల్దార్ స్థాయి అధికారులను సొసైటీలకు ప్రత్యేకాధికారులుగా నియమించవచ్చునని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఒక్కో సొసైటీకి ఒక్కో అధికారిని నియమిస్తారా లేక రెండు మూడు సొసైటీలను కల్పి వారిని నియమిస్తారా అనేది చర్చనీయంగా మారింది.

### –ఎటువంటి ఆదేశాలు అందలేదు
### –జిల్లా సహకార అధికారి గంగాధర శ్రీధర్ వెల్లడి

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలకవర్గాల గడువు ఈ నెల 14వ తేదీలో ముగియనున్నదని జిల్లా సహకార అధికారి గంగాధర శ్రీధర్ వెల్లడించారు. అయితే, సొసైటీలకు ప్రత్యేకాధికారులను నియమిస్తుందా లేక పాలకవర్గాల గడువు పొడిగిస్తుందా అనే దాని పై ఇంకా ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు అందలేదని ఆయన సోమవారం స్థానిక 'ప్రభాతవార్త'కు చెప్పారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# పోలీస్ జట్టుకే 'వార్త' కప్

- విజయవంతంగా 'వార్త' క్రికెట్ టోర్నమెంట్
- ఫైనల్లో తలపడిన పోలీస్ వర్సెస్ మీడియా1 జట్టు
- విన్నర్గా నిలిచిన పోలీసుల టీమ్
- రన్నర్గా నిలిచిన మీడియా1 జట్టు
- మ్యానాఫ్ది మ్యాచ్గా నిలిచిన ట్రాఫిక్ ఎస్సై నరేష్
- విజేతలకు బహుమతులు అందజేసిన జడ్జి బత్తుల రామారావు
- 'వార్త' యాజమాన్యాన్ని అభినందించిన జడ్జి



**కొత్తగూడెం, ఫిబ్రవరి 10 – ప్రభాతవార్త:** 'వార్త' దినపత్రిక 29వ వార్షికోత్సవం సందర్భంగా గత నాలుగు రోజులుగా కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో వార్తా కొత్తగూడెం స్టాఫ్ రిపోర్టర్ శంకర్ ఆధ్వర్యంలో జరుగుతున్న వార్తా వీవీపీ క్రికెట్ టోర్నమెంట్ సోమవారంతో ముగిసింది. నాలుగు రోజుల పాటు జరిగిన ఈ క్రికెట్ టోర్నమెంట్లో ప్రతీరోజు ఉల్లాసంగా, ఉత్సాహంగా, ఉత్కంఠ భరితంగా సాగాయి. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం ఇలా మూడు మ్యాచ్లను రోజూ నిర్వహిస్తూ గెలుపొందిన జట్ల మధ్య పోటీని నిర్వహించి చివరి వరకు విజేతగా నిలిచిన జట్లకు ఫైనల్ మ్యాచ్ను నిర్వహించారు. అయితే అన్ని మ్యాచ్లలో పోలీస్ జట్టుతో పాటు మీడియా1 వన్ అత్యంత ప్రతిభ కనపర్చాయి. సోమవారం ఉదయం జరిగిన సెమిఫైనల్ మ్యాచ్ను కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ టాస్ వేసి ప్రారంభించగా, పోలీస్ జట్టుకు – కలెక్టరేట్ జట్టుకు మధ్య పోటీ నెలకొంది. ఈ పోటీలో పోలీస్ జట్టు విజయం సాధించి ఫైనల్కు చేరుకోగా, ముందుగానే ఫైనల్కు చేరుకున్న మీడియా జట్టుతో మధ్యాహ్నం ఫైనల్ మ్యాచ్ జరిగింది. హోరాహోరీగా సాగిన ఈ నాలుగు రోజుల క్రికెట్ టోర్నమెంట్ సోమవారంతో విజయవంతంగా ముగిసింది. చివరిరోజు ఫైనల్ మ్యాచ్లో విజేతగా నిలిచిన పోలీస్ జట్టుతో పాటు, రన్నర్గా నిలిచిన మీడియా వన్ జట్టుకు ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు విన్నర్, రన్నర్ కప్తో పాటు ప్రతిభ కనపర్చిన క్రీడాకారులకు కప్పులు, షీల్డ్లు, జ్ఞాపికలను అందజేశారు.

### – 'వార్త' యాజమాన్యాన్ని అభినందించిన జడ్జి

వార్తా దినపత్రిక 29వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం చివరి రోజు జరిగిన ఫైనల్ మ్యాచ్లో విజేతలుగా నిలిచిన వారికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జడ్జి రామారావు మాట్లాడుతూ... వార్తా పత్రిక ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. నాలుగు రోజుల పాటు విజయవంతంగా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోటీలు జరగడం సంతోషంగా ఉందని అన్నారు. క్రీడాకారులందరూ స్నేహపూరిత వాతావరణంలో ఆటలు ఆడారని, ఇలాంటి పోటీలను మున్ముందు కూడా కొనసాగించాలని చెప్పారు. అయితే కేవలం క్రికెట్ టోర్నమెంట్కే పరిమితం కాకుండా భవిష్యత్తులో మరిన్ని క్రీడా పోటీలు నిర్వహించాలని ఆయన పత్రికా యాజమాన్యానికి సూచించారు. వార్తా దినపత్రిక రీజినల్ మేనేజర్ జేవీ రత్నంకు ప్రత్యేక కితాబిచ్చారు. వార్తల సేకరణలో ఎప్పుడు బిజీగా ఉండే యాజమాన్యం పూనుకొని ఇంతపెద్ద కార్యక్రమాన్ని నిర్వహించడం ప్రశంసనీయమని, ప్రస్తుత పోటీ ప్రపంచంలో బిజీగా ఉండే ప్రభుత్వ ఉద్యోగులందరినీ ఏకం చేసి ఆటవిడుపుగా పోటీలు నిర్వహించడం మంచి ఆలోచన అని అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతానికి కృషి చేసి తన భుజస్కందాలపై వేసుకొని కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన వార్తా స్టాఫ్ రిపోర్టర్ శంకర్ను ప్రత్యేకంగా అభినందించారు. అందరి సమిష్టి కృషితోనే ఇది సాధ్యమైనదని చెప్పారు. ఈ సందర్భంగా మీడియా మిత్రులంతా కలిసి జడ్జిని సన్మానించారు.

### – విజయవంతంగా 'వార్త' క్రికెట్ టోర్నమెంట్...

సోమవారం చివరి రోజు జరిగిన మ్యాచ్లో ముందుగా ఉదయం సెమిస్ మ్యాచ్లో పోలీస్ వర్సెస్ కలెక్టరేట్ టీమ్లు తలపడ్డాయి. కలెక్టర్ జట్టుపై పోలీస్ టీమ్ ఘన విజయం సాధించి ఫైనల్కు చేరుకుంది. ముందుగా బ్యాటింగ్ చేసిన పోలీస్ జట్టు 15 ఓవర్లలో 135 పరుగులు చేశారు. తర్వాత బ్యాటింగ్ చేసిన కలెక్టరేట్ జట్టు 15 ఓవర్లలో 100 పరుగులు చేశారు. 35 రన్స్ తేడాతో పోలీస్ జట్టు విజయం సాధించింది. ఉదయం జరిగిన మ్యాచ్లో పోలీస్ టీమ్లో ఆల్ రౌండర్గా హనుమంతు ప్రతిభ కనపర్చారు. మధ్యాహ్నం జరిగిన ఫైనల్ మ్యాచ్లో మీడియా1 జట్టుతో పోలీస్ జట్టు తలపడింది. టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేసిన పోలీస్ జట్టు 16 ఓవర్లలో 172 పరుగుల మూడు వికెట్లు కోల్పోయింది. పోలీస్ జట్టులో ఓవరాల్గా ట్రాఫిక్ ఎస్సై నరేష్ ప్రతిభ కనపర్చారు. ఆ తర్వాత బ్యాటింగ్ చేతపట్టిన మీడియా వన్ జట్టు 16 ఓవర్లలో 131 పరుగులు చేసి ఓటమి చవిచూసింది. ఈ సందర్భంగా గెలుపొందిన విజేత జట్టు పోలీస్ జట్టుకు, రన్నర్గా నిలిచిన మీడియా వన్ జట్టుకు కప్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో అధ్యక్షుడు రామారావు, యూనియన్ అధ్యక్షులు ఇమంది ఉదయ్కుమార్, కల్లోజి శ్రీనివాసరావు, ఎస్బీ సీఐలు నాగరాజు, శ్రీనివాస్, పొన్నగంటి రాజు, సాయి, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

### – సహకరించిన అందరికీ ధన్యవాదాలు : శంకర్, స్టాఫ్‌రిపోర్టర్

వార్తా పత్రిక ఆధ్వర్యంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ విజయవంతం కావడానికి, దిగ్విజయంగా జరిగేందుకు సహాయ సహకారాలు అందించిన ప్రతీ ఒక్కరికీ వార్తా పత్రిక రీజినల్ మేనేజర్ జేవీ రత్నం తరపున స్టాఫ్ రిపోర్టర్ శంకర్ ధన్యవాదాలు తెలిపారు. నాలుగు రోజుల పాటు ఈ కార్యక్రమంలో ఎక్కడా ఏది తక్కువ కాకుండా సమయానుకూలంగా మీ సహాయ సహకారాలు అందించారని కొనియాడారు. ప్రత్యేకంగా బహుమతి ప్రదానోత్సవానికి, ఏర్పాట్ల కోసం సహకరించిన డాక్టర్ బీఎస్ఆర్, జీవీ మాల్ యాజమాన్యానికి, సౌతిండియా షాపింగ్ మాల్, కేసీపీ కంపెనీ, పల్లపోతు వాసు, పోలీస్ డిపార్ట్మెంట్ నుంచి నాగరాజు, శ్రీనివాస్, ట్రాఫిక్ ఎస్సై నరేష్, రమణారెడ్డి, విద్యుత్శాఖ ఏడీ బాబునాయక్, టీవర్స్ టీమ్, వీకేఆర్ ఆస్పత్రి యాజమాన్యానికి, అదే విధంగా భోజనాలకు కొత్తగూడెం క్లబ్ కార్యదర్శి కోనేరు పూర్ణచందర్రావు, పొన్నకంటి రాజు, ఐఎన్టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, జతిన్ గోల్డ్ సాయిలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సేవాలాల్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి...



కామేపల్లి. ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :

సేవాలాల్ జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర నాయకులు బుక్యా శ్రీనునాయక్, మాజీ సర్పంచులు అజ్మీర రాందాస్ నాయక్, అజ్మీర అర్జున్ నాయక్, ఆంగోత్ రమేష్ నాయక్ కోరారు. బంజారా గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహణపై సోమవారం మండల కేంద్రమైన కామేపల్లిలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు. సేవాలాల్ మహారాజ్ జయంతిని జాతీయ పండుగగా గుర్తించి ఆరోజును సెలవుదినంగా ప్రకటించాలని కోరారు. ఈ సమావేశంలో ఈ నెల 15న మండల కేంద్రమైన కామేపల్లిలో ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మేరకు తహాశీల్దార్ సిహెచ్ సుధాకర్‌ను వేడుకల నిర్వహణ విషయంను విన్నవించారు. అనంతరం కులపెద్దలు కలిసి సేవాలాల్ జయంతిని బంజారాల కట్టుబొట్టు వేషధారణ లంబడాడీల నృత్య ప్రదర్శనలతో వైభోగంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో ఏ లక్ష్మణ్ నాయక్, కె రాములు నాయక్, బి సీతారాములు, కిషన్‌నాయక్, సుమన్ నాయక్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నూతనకల్ జిల్లా పరిషత్ పాఠశాలకు ఇంకా గవర్నర్ నరసింహన్, ముఖ్యమంత్రి కేసీఆరే నిద్రావస్థలో విద్యాశాఖ

తల్లాడ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త




మండలంలో విద్యాశాఖ అధ్వాన్నంగా ఉందనడానికి మండల పరిధిలోని నూతనకల్ జిల్లా పరిషత్ పాఠశాలను ఉదాహరణగా తీసుకోవచ్చు. ప్రతి రోజు పిల్లలకు విద్యను బోధించాల్సిన ఉపాధ్యాయులు గోడలపై నాలుగైదు సంవత్సరాల క్రితం పనిచేసి, వెళ్ళిపోయిన రాష్ట్రానికి చెందిన ప్రముఖుల పేర్లు కూడా మార్చకుండా గోడలపై దర్శనమివ్వడాన్ని బట్టి చూస్తే విద్యాశాఖ నిద్రావస్థలో ఉందని చెప్పవచ్చు. ఈఎస్ఎల్ నరసింహన్ గవర్నర్‌గా పనిచేసి ఐదేళ్లకు పైగా కావస్తున్నా నేటికి బోర్డుపై ఆయన పేరే ఉండగా, ముఖ్యమంత్రిగా ఏ.రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చి పద్నాలుగు నెలలు కావస్తున్నా కేసీఆర్ పేరే ఉండగా పిల్లలకు ఉపాధ్యాయులు ఏం బోధిస్తున్నారనేది ప్రశ్నార్థకంగా మారింది. బోర్డుపై విద్యాశాఖ మంత్రి, కమీషనర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కూడా ఐదారు సంవత్సరాల క్రితం వారి పేర్లే ఉండగా పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు కనిపించలేదా.. అప్పుడప్పుడు పాఠశాలలను తనిఖీ చేసే అధికారులు కూడా పెద్ద అక్షరాలు బోర్డుపై ఉన్న పేర్లను చూసే పరిస్థితి లేదంటే మండలంలో విద్యాశాఖ పనితీరుకు అద్దం పడుతోంది. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు పాఠశాల సిబ్బంది తక్షణమే బోర్డుపై ఉన్న పాత పేర్లను తొలగించి ప్రస్తుతం పనిచేస్తున్న వారి పేర్లను విద్యార్థులకు వివరించాల్సిన బాధ్యత ఉందనే విషయాన్ని గమనించాలి.

## ఘనంగా దయాకర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

తల్లాడ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ టి.దయాకరరెడ్డి జన్మదినం సందర్భంగా మండల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపిశెట్టి వెంకటేశ్వర్లు, ఎర్రి నరసింహారావు, శీలం కోటారెడ్డి, దుండేటి కేశవరెడ్డి, దగ్గుల నాగిరెడ్డి, దిరిశాల సత్యనారాయణ, చారి, షేక్ మెహరాజ్‌లు సన్మానం చేసిన వారిలో ఉన్నారు.

## భోగ్ భండారో కరపత్రాలు ఆవిష్కరణ



లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 10 - ప్రభాతవార్త:

బంజారాల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 జయంతిని పురస్కరించుకొని ఈనెల 17 తేదీన లక్ష్మీదేవిపల్లి మండలం ఎదురుగడ్డ గ్రామ పంచాయతీలో జరగబోయే భోగ్ బండారో కార్యక్రమం కరపత్రాన్ని బంజారా ముద్దుబిడ్డ వైరా నియోజకవర్గం శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ చేతుల మీదుగా కుల సంఘం నాయకులు కలిసి ఆహ్వాన పత్రాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా కరపత్రాన్ని విడుదల చేయించడం జరిగింది. అనంతరం వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ... బంజారా జాతి ఎంతో చరిత్ర కలిగిన జాతి అని, బంజారాల ఐక్యత కొరకు అభివృద్ధి కొరకు, బంజారా జాతికి దశ దిశను నిర్దేశించిన మహోన్నతమైన శక్తి సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు. ఈనెల 17 తారీఖున ఉమ్మడి ఖమ్మం జిల్లా బంజారా ఐక్య వేదిక(జేఏసీ) అధ్వర్యంలో జరగబోయే కార్యక్రమానికి హాజరైవుతానని తెలిపారు. బంజారా సమాజం అందరు భోగ్ బండారో కార్యక్రమాన్ని కలిసి కట్టుగా ఉండి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బంజారా సంఘాల ఐక్యవేదిక లావుడియా ప్రసాద్ నాయక్, గూగుల్ దేవీలాల్ నాయక్, బానోత్ రమేష్ నాయక్, బాలు నాయక్, నునావత్ రాంబాబు నాయక్, శివనాయక్, సురేష్ నాయక్, మాజీ జిల్లా అధికారి జూంకిలాల్ గారు, లాలు గారు, బానోద్ దుర్గాప్రసాద్ నాయక్ , లావుడియా వెంకటేష్ నాయక్, ఉపేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తూ ట్రాక్టర్ కింద పడి డ్రైవర్ మృతి

ఎర్రుపాలెం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:

ప్రమాదవశాత్తూ ట్రాక్టర్ డ్రైవర్ తాను నడిపే ట్రాక్టర్ కింద పడి





మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని మీనవోలు గ్రామసమీపంలో సోమవారం చోటుచేసుకుంది. ఎస్ఐ పి.వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్టీఆర్ జిల్లా మైలవరంకు చెందిన వేముల లక్ష్మయ్య(45) సోమవారం ఉదయం ట్రాక్టర్ నడుపుకుంటూ ఎర్రుపాలెం నుంచి మధిర వెళ్లే క్రమంలో మీనవోలు సమీపంలో ట్రాక్టర్ అదుపుతప్పి రోడ్డు పక్కనున్న మట్టి కుప్పను ఎక్కడంతో డ్రైవింగ్ సీట్లో ఉన్న లక్ష్మయ్య కిందపడటంతో ట్రాలీ టైర్ తన మీద నుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు.

## లక్ష్మి మోటార్స్ షోరూం ప్రారంభం

వైరా,ఫిబ్రవరి10,ప్రభాతవార్త:



వైరా మెయిన్ రోడ్డులో యూనియన్ బ్యాంక్ డిసిసిబి ప్రక్కన లక్ష్మి మోటార్స్ ఈవి షోరూంను లక్ష్మి మోటార్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రజనీకాంత్ సోమవారం ఉదయం ప్రారంభించారు. ఎలక్ట్రికల్ స్కూటీలను అన్ని వర్గాల ప్రజలకు అందుబాటు ధరల్లో విక్రయాలు చేయాలన్న లక్ష్యంతో కంపెనీ వైరా పట్టణంలో నూతన బ్రాంచిని ప్రారంభించినట్లు రజనీకాంత్ తెలిపారు. ప్రారంభ కార్యక్రమంలో మున్సిపాల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్, మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, మాజీ ఎంపిపి కట్టా కృష్ణార్జున్‌రావు, మాజీ సర్పంచ్ పారుపల్లి కృష్ణారావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, డాక్టర్ కాపా మురళీకృష్ణ, సీనియర్ జర్నలిస్టు మేడా సూర్యప్రసాద్, ఏదునూరి శ్రీనివాసరావు, ఆదారి ప్రేమ్‌కుమార్, అక్కిశెట్టి రవితేజ, మిట్టపల్లి రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## అనారోగ్యంతో వ్యక్తి మృతి

గుండాల: 10 ప్రభాతవార్త



గత పది రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న మాజీ రిపోర్టర్ మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. మండల కేంద్రానికి చెందిన రాచకొండ సంతోష్ కుమార్ (30) గత పది సంవత్సరాల కాలం పాటు పత్రికలో పనిచేశాడు. ఇటీవల కాలంలో అనారోగ్యంతో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు ఖమ్మం ,వరంగల్ పట్టణంలో వైద్యం అందించారు పరిస్థితి విషమించడంతో సోమవారం ఖమ్మం ప్రవేట్ ఆసుపత్రిలో మృతి చెందాడు. మృతుడు మండలంలో ప్రతి ఒక్కరికి సుపరిచితుడు కావడంతో కంటతడి పెట్టారు. మృతునికి భార్య కూతురు ఉన్నారు.

## విద్యార్థులు ఇంటికి వెళుతున్న ఆటో ఫల్టీ

### ముగ్గురు విద్యార్థులకు తీవ్ర గాయాలు డ్రైవర్ పరిస్థితి విషమం

కారేపల్లి ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



ఆటోలో విద్యార్థులు ఇంటికి వెళుతున్న క్రమంలో ఆటో బోల్తా పడి ఇరువురికి ఆయన సంఘటన సింగరేణి మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని ఎర్రబోడు మాణిక్యారం గ్రామానికి చెందిన విద్యార్థులు కారేపల్లి ఓ ప్రైవేటు పాఠశాలలో చదువుకుంటున్నారు. ఈ క్రమంలో సోమవారం సాయంత్రం స్కూల్ నుండి ఇంటికి వెళ్తున్న క్రమంలో ఎర్రబోడు మాణిక్యారాం గ్రామల సమీపంలో స్కూల్ ఆటో చెట్టుని ఢీకొని బోల్తా పడటంతో ముగ్గురు విద్యార్థులకు తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో గాయపడిన విద్యార్థుల పరిస్థితి విషమంగా ఉండడంతో 108 సహాయంతో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి మెరుగైన వైద్యం కోసం తరలించారు. అదేవిధ ఆటో డ్రైవర్ కి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న కారేపల్లి ఎస్సై రాజారాం సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు

## అక్రమ ఇసుక నిల్వల పట్టివేత

ములకలపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:



మండలంలో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుకను రెవెన్యూ అధికారులు సోమవారం పట్టుకున్నారు. మండల పరిధిలోని సీతారామపురం గ్రామ పంచాయతీ పరిధిలోని వాగు సమీపంలో అక్రమ ఇసుక నిల్వలు ఉన్నాయని విశ్వసనీయ సమాచారం మేరకు తహశీల్దార్ జి పుల్లారావు ఆదేశాల మేరకు గిర్దావర్ బదావత్ భద్రు ఆ ప్రదేశానికి వెళ్ళి తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో 7 ట్రాక్టర్ల అక్రమ ఇసుక నిల్వలను గుర్తించి సీజ్ చేసి తహాశీల్దార్ కార్యాలయానికి ఒక లారీ ద్వారా ఇసుకను తరలించారు.

## మహిళపై అత్యాచారయత్నం

లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 10 - ప్రభాతవార్త:

కూలి పనుంది అంటూ మహిళను(20) తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడి ఒప్పుకోకపోవడంతో దాడికి పాల్పడిన సంఘటన లక్ష్మీదేవిపల్లి మండలంలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... పొరుగు రాష్ట్రానికి చెందిన గుత్తి కోయ మహిళను కూలి పని ఉందంటూ పోస్టాఫీస్ సెంటర్లోని అడ్డా నుంచి ఆటోలో కొందరు వ్యక్తులు తీసుకెళ్లారు. అనిశెట్టిపల్లి గ్రామ సమీపంలో చేరుకోగా ఆ మహిళపై ఆ వ్యక్తులు అత్యాచారయత్నానికి పాల్పడ్డారు. ఆ మహిళ తప్పించుకునే క్రమంలో ఆమెపై కత్తితో దాడికి చేయడంతో ముఖంపై తీవ్ర గాయం అయింది. దీంతో అగంతకులు తప్పించుకు పోయారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు చికిత్స నిమిత్తం బాధితురాలిని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




## ఈ నెల 12న జాబ్‌మేళా

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*



సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ భద్రాచలం ఆధ్వర్యంలో ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలో గల గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించే నిమిత్తం ఈనెల 12న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో నేరుగా ఉపాధి కోసం మెడ్ ప్లస్, నవత రోడ్డు ట్రాన్స్పోర్ట్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలు మరియు గిరిజన నిరుద్యోగ యువతకు ఐటిసి ప్రథమం సంస్థ ద్వారా బ్యూటీషియన్, అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ శిక్షణ లను రెండు నెలల ఉచిత భోజన వసతి తో పాటు శిక్షణ ఇప్పించి/స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. విద్యార్హతలు ఎస్ ఎస్ సి, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా ఇన్ ఫార్మసీ, డిప్లొమా, పీజీ మరియు బీటెక్ చదివి ఉండవలెనని ఆయన అన్నారు. ఆసక్తి గల నిరుద్యోగ గిరిజన యువత విద్యార్హత పత్రాలు, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ జిరాక్స్ సర్టిఫికెట్లతో ఈనెల 12వ తేదీ ఉదయం 9 గంటలకు ఐటిడిఏ భద్రాచలం ప్రాంగణంలో గల యూత్ ట్రైనింగ్ సెంటర్ నందు ఇంటర్వ్యూకి హాజరు కాగలరని, పూర్తి సమాచారం కొరకు 8179925586, 6302608905 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

## సింధు ఈఎన్‌టీ, చర్మవ్యాధుల నూతన హాస్పిటల్ ప్రారంభం

**-ప్రారంభించినఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు**

*భద్రాచలం అర్బన్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలోని బ్రిడ్జి రోడ్డు నందు నూతనంగా ఏర్పాటు చేసిన సింధు చెవి ముక్కు ,గొంతు, స్కిన్ మరియు జనరల్ హాస్పిటల్‌ను సోమవారం భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ... పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని సూచించారు. అనంతరం వైద్యుల ఒపి కన్సల్టేషన్ రూంలను ప్రముఖ చిన్న పిల్లల వైద్యుడు డాక్టర్ పి.రాజశేఖర్ , డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి , జనరల్ వార్డ్ లను డాక్టర్ అక్కినేని లోకేష్ , ఫార్మసీ ను కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ పరిమి సోమశేఖర్‌లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ మహమూద్ పాషా అవసరమైన వారికి ఎండోస్కోపీ పరీక్ష ఉచితంగా చేశారు. హాస్పిటల్ నిర్వాహకులు ఈఎన్‌టీ సర్జన్ డాక్టర్ మహమ్మద్ పాషా, డాక్టర్ ఈ.ఉదయ్ , ప్రముఖ ఈఎన్‌టీ వైద్యుడు డా.ఎల్.సురేష్ కుమార్, కంటి వైద్యులు డా.ఆర్. నారాయణ , సభ్యులు మురళి, హాస్పిటల్ నిర్వాహకులు కొప్పుల.మురళి,జే.నాగరాజు పాల్గొన్నారు.

## భద్రాచలం శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ నూతన కార్యవర్గం ఎన్నిక

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద గల శ్రీషిరిడి సాయిబాబా వారి ఆలయ నూతన కార్యవర్గం సోమవారం ఎన్నుకోబడింది. ఆలయ అధ్యక్షులుగా కొమ్మనాపల్లి ఆదినారాయణ, గౌరవ అధ్యక్షులు మరియు ముఖ్య సలహాదారుగా కురిచేటి శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులుగా తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి, ఉపాధ్యక్షులుగా మాగంటి శ్రీనివాస వరప్రసాద్,కొమ్మనాపల్లి వెంకటరమణ, ప్రధాన కార్యదర్శిగా అబ్బినేని శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శిగా మందరపు లక్ష్మినాగరాజు, కోశాధికారిగా గొర్ల వెంకటేశ్వర రావు ఎన్నికయ్యారు. గంజి రామ్మోహన్రావు( చిట్టిబాబు) హాజరయ్యారు. త్వరలో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

# అర్చకుడు రంగరాజన్‌పై దాడి హేయమైన చర్య

**-దాడికు పాల్పడిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి**

**-శ్రీసీతారామచంద్ర అర్చక సంఘం డిమాండ్**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



చిలుకూరు బాలాజీ దేవస్థాన ప్రధానార్చకుడు రంగరాజన్‌పై జరిగిన దాడి అత్యంత అమానుషమని శ్రీసీతారామచంద్ర అర్చకసంఘం సభ్యులు పేర్కొన్నారు. సోమవారం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ప్రధానార్చకులు కోటి రామస్వరూప్ నివాసంలో జరిగిన ఆ సంఘ సమావేశంలో అర్చకులు మాట్లాడుతూ ... ఒక వ్యక్తి రామరాజ్య స్థాపకుడిని అంటూ వచ్చి రామరాజ్యానికి పూనుకోవాలంటే విరాళాలు సేకరించాలని అర్చకుడు రంగరాజన్‌ను బెదిరించడంతో నిరాకరించాడని, దీంతో ఆగ్రహానికి గురైన వ్యక్తి కొందరు వ్యక్తులతో దుర్భాషలాడుతూ పాశవికంగా దాడి చేశాడని, ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అర్చకులంటే ఎంతో సాత్వికంగా ఉంటామని, ధర్మసంస్థాపనార్థం నిత్యం భగవంతుని సేవలో ఉంటామని, అటువంటి అర్చకులపై దాడి చేయడం తీవ్ర అభ్యంతరమని అన్నారు. అర్చకులతో ఏమైనా అభ్యంతరాలు ఉంటే శాంతిపూర్వకంగా, సామరస్యంగా చర్చించి పరిష్కరించుకోవాలని, ఇటువంటి ఉన్మాద స్థితి పనికిరాదని హితవు పలికారు. ప్రస్తుత సమాజంలో అర్చకులకు తగిన మర్యాదలేకుండా పోతుందని, భయభ్రాంతుల నడుమ అర్చకులు కాలం వెళ్ళదీయాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. అర్చకులపై దాడి చేసే వ్యక్తులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీసీతారామ అర్చకసంఘం కార్యవర్గం కే.ఈ స్థలశాయి, రిటైర్డ్ భద్రాద్రి దేవస్థాన ప్రధానార్చకులు పొడిచేటి రామచంద్రాచార్యులు, కోటి శ్రీమన్నారాయణచార్యులు, అమరవాది మురళీ కృష్ణమా చార్య లు, ఏ.వీ.ఎస్.రామానుజం, కోటి విష్ణువర్ధన్ ఆచార్యులు, సౌమిత్రి శ్రీనివాస చార్యులు, అచ్యుతకుమారాచార్యులు, శ్రీసీతారామ అర్చకసంఘం సభ్యులు, వైదిక సంఘం పాల్గొన్నారు.

## పుట్టగొడుగుల పెంపకంపై గిరిజనులకు అవగాహన

*చర్ల, ప్రభాతవార్త :*



చర్ల మండలం లోని చెన్నపురం సీఆర్పీఎఫ్ 81 బెటాలియన్ వారి సహకారం తో భారతి ఫౌండేషన్ సొసైటీ వారి ఆధ్వర్యంలో లో జీవనోపాధి కొరకు పుట్ట గొడుగుల పెంపకం పై గిరిజనులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ముందుగా సీనియర్ ఆఫీసర్ సంతోష్ సింగ్ చౌహాన్ చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... స్వయం జీవనోపాధి పొందడానికి ఈ కార్యక్రమం ద్వారా పుట్ట గొడుగుల పెంపకం పై శిక్షణ తీసుకుని, సొంతం గా ఉపాధి అవకాశాలు కల్పించుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు. అనంతరం భారతి ఫౌండేషన్ నిర్వాహకులు నిదనపల్లి ప్రసాద్ మాట్లాడుతూ పుట్టగొడుగుల పెంపకం పై ఈ రోజుల్లో ప్రతి ఒక్కరూ రెడీ మెడ్ గా పెంపకం చేస్తూ లాభాలు పొందుతున్నారని మీరు కూడా మీ గ్రామం లో యువతి యువకులు అందరి పుట్టగొడుగుల పెంపకం పై ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

# తుది దశకు " శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర"

**-జాతర 8వ రోజు అమ్మవారిని దర్శించుకున్న అశేష భక్తజనం**

**-శ్రీముత్యాలమ్మ వారిని దర్శించుకున్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



భద్రాద్రికొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం దుమ్ముగూడెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీముత్యాలమ్మ అమ్మవారి 23వ జాతర మహోత్సవాలు తుది దశకు చేరుకున్నాయి. జాతర 8వ రోజు సోమవారం ఆశేష భక్తజనం అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఉదయం అమ్మవారికి విశాఖపట్నంకు చెందిన చుక్క కళ్యాణ్‌రెడ్డి, రమ్యశ్రీ దంపతులు వారి కుటుంబసభ్యులు ఇచ్చిన పట్టుచీర పూలమాలలతో అమ్మవారిని అలంకరణ కార్యక్రమం నిర్వహించారు. మేళతాళాలు, డప్పువాయిద్యాలు, ధూపదీప నైవేద్యాలు, మంగళహారతుల నడుమ అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, కుంకుమ పూజ నిర్వహించారు. మధ్యాహ్నం సికింద్రాబాద్‌కు చెందిన మునిశెట్టి జగదీశ్వరరావు, మంగతాయారు కుటుంబసభ్యులు ఇచ్చిన పట్టుచీరతో, పూలమాలలతో అమ్మవారికి అలంకరణ, పూజా కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం విజయవాడకు చెందిన దల్లి సాయివెంకటదుర్గాప్రసాద్‌రెడ్డి, వెంకట సుజాత కుటుంబసభ్యులు ఇచ్చిన నూతన పట్టువస్త్రాలు, పూలమాలలతో అమ్మవారికి అలంకరణ, పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మూడు పూటలో నూతన పట్టువస్త్రాలతో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. ఇదిలా ఉండగా ... ఈ నెల 3వ తేదీ నుంచి జరుగుతున్న అమ్మవారి జాతర ఈ నెల 9వ తేదీ మంగళవారంతో ముగుస్తుంది.

**-అమ్మవారి మూడవ ఊరేగింపుకు తరలి రానున్న భక్తజనం**

9 రోజులు జరిగే అమ్మవారి జాతరలో ఈ నెల 11వ తేదీ మంగళవారం అమ్మవారి ప్రతిరూపాలైన గరగలు, పురవీధుల్లో ఊరేగింపు కార్యక్రమానికి ఆశేష భక్తజనం దుమ్ముగూడెం తరలి రానున్నారు. వేలాది మంది భక్తుల జన సందోహం నడుమ అమ్మవారి ప్రతిరూపాలైన గరగలు మేళతాళాలు, డప్పు వాయిద్యాలు, కొమ్ము నృత్యాలు, వివిధ వేషధారణలు నడుమ గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజలు ఇచ్చిన ప్రసాదాలను, ,మంగళహారుతలను స్వీకరిస్తారు. చివరి ఊరేగింపులో బాణాసంచా హైలెట్‌గా నిలుస్తుంది. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి అనేకమంది భక్తులు, ప్రజలు మంగళవారం జాతర చివరి రోజు దుమ్ముగూడెం తరలి రానున్నారు. అందుకు తగ్గట్టుగా దేవాలయ కమిటీ అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. దుమ్ముగూడెం పోలీసుల ఆధ్వర్యంలో గట్టి బందోబస్తును నిర్వహిస్తున్నారు.

**-అన్నదానంలో పాల్గొననున్న వేలాదిమంది భక్తులు**

అమ్మవారి జాతర 9 రోజుల్లో జాతర చివరి రోజు మంగళవారం వేలాదిమంది భక్తులు దేవాలయానికి తరలి వచ్చి దేవాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో పాల్గొననున్నారు. సుమారు 25 వేల నుంచి 30వేల మంది భక్తులకు దేవాలయం అన్నదానం చేయనుంది.

**-అమ్మవారిని దర్శించుకున్న పినపాక ఎమ్మెల్యే పాయం**

శ్రీముత్యాలమ్మ అమ్మవారిని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, కుటుంబసభ్యులు సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే పాయంను దేవాలయ కమిటీ సభ్యులు సాదరంగా దేవాలయంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. జాతర జరుగు తీరును కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఇంత పెద్ద జాతరను భక్తుల సహకారంతో దుమ్ముగూడెం గ్రామస్తులు, కమిటీ సభ్యులు నిర్వహించడం అభినందనీయమని ఈ సందర్భంగా పాయం అన్నారు.

# వెదురు సాగు చేసే రైతుల ఇంట సిరుల పంట

## - రైతులకు వెదురుసాగుపై అగాహన కల్పించాలి
## - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

*కొత్తగూడెం, ఫిబ్రవరి 10 - ప్రభాతవార్త:*

వెదురు సాగు చేయడం వల్ల రైతుల ఇంట సిరుల పంట పండినట్టేనని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం ఐ డి ఓ సి కార్యాలయం మినీ సమావేశ మందిరంలో ఇండస్ట్రీ క్రాఫ్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చుంద్రుగొండ, ములకలపల్లి గుండాల మండలాల ఏపిఎం లు, ఏపీవోలు, సీసీలు, ఎఫ్ పి సీలు, వివో ఏసీలు మరియు అటవీ శాఖ సిబ్బంది కి వెదురు పెంపకం పై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో 6 లక్షల 18 వేల వెదురు సాగు లక్ష్యంని కచ్చితంగా చేరుకోవాలని అందుకుగాను ఇండస్ట్రీస్ క్రాఫ్ట్ ఫౌండేషన్ వారు మన జిల్లాలో వెదురు సాగు చేయడానికి సులభమైన పద్ధతులు, వివిధ రకాల వెదురు సాగు, వెదురు సాగు వల్ల ఉపయోగాలు, వెదురు ఉత్పత్తులు తదితర వాటి మీద రెండు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మన జిల్లాలో చంద్రుగొండ, ములకలపల్లి మరియు గుండాల మండలాలలోని భూములు వెదురు సాగుకు ఎంతో అనుకూలమని, అదేవిధంగా సాగుకు అవసరమైన నీటి వసతులు పుష్కలంగా ఉన్నాయన్నారు. ఎవరైతే ఐదు ఎకరాల వ్యవసాయం చేస్తూ బోరు సౌకర్యం



వున్నఅటువంటి రైతులు ఒక ఎకరం వెదురు సాగు చేపట్టే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పెద్ద రైతులు వారికున్న భూముల్లో ఒక ఎకరం చిన్న రైతులు అర ఎకరం లోనైనా వెదురు సాగు చేపట్టాలని దాని ద్వారా రైతులు ఆర్థిక అభివృద్ధి చెందుతారు అన్నారు. మునగ మరియు వెదురు సాగు అన్ని సమస్యలకు పరిష్కారమని కలెక్టర్ అన్నారు. మునగ సాగు ద్వారా స్వల్ప కాలంలోనే ఆదాయం సమకూరుతుందని, వెదురు సాగు ద్వారా ఎఫ్ డి లా ఒక్కసారి పెట్టుబడితో నిరంతర ఆదాయం చేకూరుతుందన్నారు. వెదురు ను ఉపయోగించి కేవలం ఫ్లోరింగ్ మరియు ప్యానలింగ్ మాత్రమే కాకుండా ఇప్పుడు థర్మల్ విద్యుత్ కేంద్రాలలో బొగ్గు వినియోగంతో ఎక్కువ వాయు కాలుష్యం ఏర్పడుతుందని, దానికి బదులు వెదురు గుళికలు వినియోగించడం జరుగుతుంది అన్నారు. తద్వారా థర్మల్ విద్యుత్ కేంద్రాలకు భారీగా వెదురు గుళికలు అవసరం పడుతున్నాయని, ఈ అవసరమే వెదురు సాగును లాభాల బాటలో



నడిపించనుంది అని తెలిపారు. అంతేకాకుండా నంద్యాలలో పెద్ద సిమెంట్ ఫ్యాక్టరీ వారు వెదురు కొనుటకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మన జిల్లాలో జామాయిల్ సాగుకు సమానంగా వెదురు సాగు చేపట్టాలని, ఆ దిశగా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని ఆదివాసీల అభివృద్ధికి వెదురు సాగు ఒక్కటే మార్గమని వెదురు సాగు ద్వారా ఆదివాసీల సాంప్రదాయ వస్తువుల తయారీ చేపట్టవచ్చని, అదేవిధంగా పోడు వ్యవసాయంలో వెదురు సాగు చేపట్టేలా అటవీశాఖ అధికారులు ఆదివాసీలను ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఉద్యానవన శాఖ అధికారి కిషోర్, ఇండస్ట్రీ క్రాఫ్ట్ ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ రమ్య, డాక్టర్ శ్రీకాంత్, ఆపరేషన్ మేనేజర్లు అమృత, అక్షయ్, టెక్నికల్ మేనేజర్ కుసుమకుమారి, మూడు మండలాల అవి శాఖ అధికారులు, ఏ పీ ఎం లు, ఏపీవోలు, సీసీలు, ఎఫ్ పి సి లు, వివో ఏసీలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి దరఖాస్తును పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్

*కొత్తగూడెం, ఫిబ్రవరి 10 - ప్రభాతవార్త:*

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన



అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు. లక్ష్మీదేవిపల్లి మండలం గట్టు మల్ల గ్రామపంచాయతీ పరిధిలోని గంగమ్మ కాలనీ కి చెందిన గిరిజన ప్రజలు, కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని కూలీ లైన్‌లో నివాసం




ఉంటున్న పరిమళ్ళ సుదర్శన్ రావు, పాల్వంచ మండలం జగన్నాథపురంలో నివాసం ఉంటున్న బానోత్ లక్ష్మీ, జూలూరుపాడు మండలం జిపిఎస్ ట్రైబల్ వెల్ఫేర్ ఎల్.ఎల్.బి తండ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు తమ ధరఖాస్తులను అందజేశారు.

# రాజకీయ పార్టీలు సహకరించాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ విద్యాచందన

*కొత్తగూడెం, ఫిబ్రవరి 10 - ప్రభాతవార్త:*

భద్రాచలం, సారపాక గ్రామపంచాయతీల లో పోలింగ్ కేంద్రాల గుర్తింపు, ఆమోదం, అభ్యంతరాల స్వీకరణ పై జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన అధ్యక్షతన సోమవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశం మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన మాట్లాడుతూ... రాష్ట్ర ఎన్నికల సంఘం జనవరి 30వ తేదీన విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం భద్రాచలం, సారపాక గ్రామపంచాయతీలో పోలింగ్ కేంద్రాల గుర్తింపు , ఆమోదం మరియు అభ్యంతరాల స్వీకరణ ఫిబ్రవరి 9 నుండి13వ తేదీ వరకు





పూర్తి చేయుటలో రాజకీయ పార్టీలు సహకరించాలని అన్నారు. ఓటర్లు సౌకర్యవంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలను గుర్తించాలన్నారు. భద్రాచలం గ్రామపంచాయతీలో 41 వేల ఎనిమిది మంది ఓటర్లు కు గాను 60 పోలింగ్ కేంద్రాలు మరియు సారపాక గ్రామపంచాయతీ పరిధిలో 19045 మంది ఓటర్ల కు గాను 36 పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు తెలిపారు . 11 వ తేదీ న మండల స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తామని, ఏదైనా పోలింగ్ కేంద్రాల గుర్తింపు లో అభ్యంతరాలు లేదా ఓటర్లకు దూరంగా ఉన్నట్లయితే లికిత పూర్వకంగా స్థానిక ఎంపీడీవోలకు 12 వ తేదీన అభ్యంతరాల పరిశీలన ఫిబ్రవరి 14వ తేదీన తుది జాబితా విడుదల చేస్తామని ఆమె అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మీ, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమోళి, నేషనల్ కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, సిపిఐ , సిపిఎం రాజకీయ పార్టీల అధ్యక్షులు, కార్యదర్శులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## ఎస్అండ్‌పీసీ సిబ్బందికి శిక్షణా తరగతులు ప్రారంభం

*కొత్తగూడెం, ఫిబ్రవరి 10 - ప్రభాతవార్త:*



వారం రోజుల పాటు జరిగే యస్ అండ్ పిసి డ్రిల్, పి.టి. ఇన్ స్ట్రక్టర్ శిక్షణా తరగతుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా జనరల్ మేనేజర్ (సెక్యూరిటీ) చందా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. హాజరైె సెక్యూరిటీ సిబ్బంది అందరికీ క్రమశిక్షణ అనేది ముఖ్యం అని, మనం క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్నపుడే మనకు గుర్తింపు వస్తుందని, డ్రిల్, పి.టి. ఇన్ స్పెక్టర్ శిక్షణ భవిష్యత్తులో చాలా ఉపయోగకరమైనదని, ఈ శిక్షణ వలన యస్ పిసి సెక్యూరిటీ సిబ్బంది క్రమశిక్షణతో డ్రిల్ మరియు ఫిజికల్ ట్రైనింగ్ చేస్తూ, తమ శారీరక, మానసిక ధారుడ్యం పెంపొందించుకొని అందరు తమ విధులను సక్రమంగా నిర్వహించేందుకు దోహదం చేస్తుంది అని, యస్ పిసి విభాగము పటిష్టంగా ఉండేందుకు కావలసిన అన్ని రకాల చర్యలు, యస్ పిసి ట్రైనింగ్ సెంటర్ అభివృద్ధికి అన్ని రకాల సహాయ సహకారాలు యాజమాన్యం అందిస్తుంది అని, కావున సెక్యూరిటీ సిబ్బంది అందరు మెరుగైన వృత్తి నైపుణ్యంతో, అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ, సింగరేణి ఆస్తులు, స్థలాలను పరిరక్షించాలని, సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఇన్ స్పెక్ట ర్ నారాయణరెడ్డి, జమేదార్ భాస్కర్‌రెడ్డి, ట్రైనింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి

*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 10 - ప్రభాతవార్త:*



కాంట్రాక్టు కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో డిప్యూటీ కలెక్టర్‌కు కొత్తగూడెం, పాల్వంచ పరిసర ప్రాంతాలలో షాపింగ్ మాల్స్ లలో వివిధ విభాగాలలో పనిచేస్తున్నటువంటి కార్మికులకు సంబంధించిన కనీస వేతనం ఈఎస్ఐ ఈపీఎఫ్, మౌలిక వసతులు విషయమై అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వెంటనే స్పందించినటువంటి అదనపు కలెక్టర్ జిల్లా లేబర్ ఆఫీసర్‌కు పిలిచి ఈ సమస్యని క్షుణ్ణంగా పరిశీలించి సమస్యని పరిష్కరించవలసిందిగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగరేణి కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం అధ్యక్షుడు రాసూరి శంకర్, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది.

## తునికాకు టెండర్ల జాప్యంపై ప్రభుత్వం స్పందించాలి

*కొత్తగూడెం, ఫిబ్రవరి 10 - ప్రభాతవార్త:*

జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల గిరిజనులకు, గిరిజనేతర పేదలకు రెండో పంటైన తునికాకు సేకరణపై జరుగుతున్న జాప్యంపై ప్రభుత్వం స్పందించి తక్షణమే టెండర్లు ఆహ్వానించి ప్రూనింగ్ పనులు చేపట్టాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరి భవన్లో అయన మట్లాడుతూ తునికాకు సేకరణ ద్వారా ప్రభుత్వానికి కోట్లాది రూపాయల లాభాన్ని ఆర్జించిపెడుతున్న తునికాకు సేకరణకు టెండర్లు ఆహ్వానించి ప్రూనింగ్ పనులు చేపట్టాల్సి ఉండగా ప్రభుత్వం నేటికీ ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం సరైంది కాదన్నారు. మోడెం పనులు జాప్యం జరిగితే ఆకు నాణ్యత లోపించి ప్రమాదం ఏర్పడుతుందని పేర్కొన్నారు. అష్టకష్టాలు పడి, ప్రమాదపుటంచున ఆకు సేకరిస్తున్న కార్మికులకు గిట్టుబాటు ధర చెల్లించాల్సిన అవసరం ప్రభుత్వం ఉందని, యాభై ఆకుల కట్టకు రూ.మూడు రూపాయలు చెల్లించాలని, బకాయి బోనస్ తక్షణమే పూర్తి స్థాయిలో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తునికాకు సేకరణ జాప్యంపై సంబంధిత శాఖ మంత్రికి లేఖ పంపినట్లు అయన తెలిపారు. జిల్లాలో తునికాకు సేకరణకు తక్షణమే టెండర్లు ఆహ్వానించి మోడెమ్ పనులు చేపట్టాలని తద్వారా ఏజెన్సీ గిరిజనులకు, గిరిజనేతర పేదలకు వేసవి పంట ద్వారా ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే సిపిఐ, ఏఐకెఎస్, బికెఎంయు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# మా జీతాలు మాకు ఇచ్చేవరకు పోరాటం విరమించం

**- కలెక్టరేట్ ఎదుట పంచాయతీ కార్మికుల ధర్నా**

**- త్వరలో పరిష్కరిస్తామని డీపీవో హామీ**





కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 10 - ప్రభాతవార్త:

కార్మికులుగత పది రోజుల నుండి లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలో ఉన్న ఆరు పంచాయతీల కార్మికులు సమ్మె నిర్వహిస్తున్నారు. ఈ సమ్మె సందర్భంగా అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం వారికి ఇస్తున్న జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ నేడు కలెక్టరేట్ వద్ద ధర్నాను నిర్వహించడం జరిగింది. ముందుగా లక్ష్మీదేవిమండల కేంద్రం నుండి గ్రామపంచాయతీ కార్మికులు అఖిలపక్ష పార్టీల నేతలు పాదయాత్రతో ర్యాలీగా కలెక్టరేట్ వద్దకు చేరుకున్నారు. అనంతరం కలెక్టర్ వద్ద ధర్నా సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ అధ్యక్షతన సభ నిర్వహించడం జరిగింది. ఈ సభలో సిపిఎం, సిపిఐ, బిఆర్ఎస్, ఆదివాసి సంఘాల, అఖిలపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ... సంపూర్ణ మద్దతు తెలిపారు. సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఉప్పనపల్లి నాగేశ్వరరావు సిపిఐ నాయకులు లగడపాటి రమేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎస్కే అన్వర్ పాషా, ఆదివాసి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ వాసం రామకృష్ణ దొర తదితరులు మాట్లాడుతూ... గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్య ప్రధానంగా వారి నెలవారి ఇచ్చే జీతాలు కోత పెట్టకుండా ప్రతి నెల చెల్లించే విధంగా కేటగిరీలా వారిగా చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. గత పది రోజుల నుండి సమ్మె నిర్వహిస్తున్నప్పటికీ అధికారుల్లో చలనం లేదని వారు విమర్శించారు వారికి ఇవ్వాల్సిన జీతాలు 12600 నుండి కేటగిరీల వారీగా 17000 వరకు ఇవ్వకుండా అధికారులు ఒంటెద్దు పోకడ పోతూ వారు జీతాల్లో కోత విధించి 9500 మాత్రమే చెల్లించే విధంగా నిర్ణయం చేయడం సరైనది కాదని విమర్శించారు.గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న పోరాటానికి దిగివచ్చి డిపిఓ చంద్రమౌళి మాట్లాడుతూ కార్మికులు వారి వేతనాలు సమస్య పట్ల రాష్ట్ర కమిషనర్ కి ఫిర్యాదు చేశామని కలెక్టర్ గారి చొరవతో త్వరలోనే సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.




## పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ

## నమ్మక ద్రోహానికి పాల్పడిన రేవంత్‌రెడ్డి సర్కార్

**ఎన్నికల హామీలు శూన్యహస్తాలుగా మారిపోయాయి**



ములకలపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:

ప్రజలను నమ్మి ంచి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ 14 నెలలు కావస్తున్నా ఇచ్చిన హామీలు అమలు చేయకుండా నమ్మక ద్రోహానికి పాల్పడిందని న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రం ములకలపల్లిలో కుంజ కృష్ణ అధ్యక్షతన జరిగిన డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి హామీలు శూన్య హస్తాలుగా మారాపోయాయని ఇదే కొనసాగితే అవే భస్మాసుర హస్తంగా మారుతుందని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాల్గొని కేసులు పాలైన వారందరికి ఇళ్ళ స్థలాలు ఇస్తామని, నెలకు రూ.5వేల పింఛను ఇస్తామని హామీ ఇచ్చారని, రైతు భరోసా రూ.15వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12వేలు, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు తదితర వాగ్దానాలతో పాటు కల్యాణలక్ష్మికి తులం బంగారం ఇస్తామని, ప్రజాస్వామ్య హక్కులు, పౌర హక్కులును కాపాడతామని హామీ ఇచ్చి నేడు కెసిఆర్ బాటలోనే రాష్ట్రంలో ఎన్ కౌంటర్లు, అక్రమ అరెస్టులు, తప్పుడు కేసులకు పాల్పడుతూ మోడీకి పెద్ద తమ్ముడుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పేదళ్ళ కాలంలో రాష్ట్రాన్ని పాలించిన కెసిఆర్ ప్రభుత్వం వాగ్దానాలు విస్మరించినందున ప్రజలు తగిన బుద్ధిచెప్పారని ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే పనిగా మోసం చేసేందుకు ప్రయత్ ్ంచే స్తే కెసిఆర్‌కు పట్టిన దుర్గతే రేవంత్‌రెడ్డికి పడుతుందని హెచ్చరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఈనెల 20న తలపెట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె సీతారామయ్య, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి ఎస్‌కె ఉమర్, పిఓ డబ్ల్యు రాష్ట్ర నాయకురాలు ఇంటిక లక్ష్మి, సత్యనారాయణ, ఆదినారాయణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందిస్తున్నాం

**- కొత్తగూడెం విద్యుత్‌శాఖ సర్కిల్ సూపరింటెండెంట్ మహేందర్**

లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 10 - ప్రభాతవార్త:

వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందిస్తున్నామని, ప్రకృతి వైపరీత్యాల సమయంలో గాని, మెయింటెనెన్స్ సమయంలో గాని, ఇతర కారణాల చేత గాని ఒక లైన్ లో లేదా సబ్ స్టేషన్ లో విద్యుత్ సరఫరా నిలిచిపోయిన/నిలుపవలసిన సమయంలో ఆయా లైను లేదా సబ్ స్టేషన్ పరిధిలోగల విద్యుత్ వినియోగదారులకు ప్రత్యామ్నాయ లైను(ఇంటర్ లింకు లైన్) ద్వారా విద్యుత్ సరఫరా చేసేందుకు ఇంటర్ లింక్ లైన్ వ్యవస్థ ను ఏర్పాటు చేశామని భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్, సూపెరింటెండింగ్ ఇంజనీర్ జి.మహేందర్ తెలిపారు.33కేవీ ఇంటర్ లింక్ లైన్ వ్యవస్థ అనేది ఒక 33/11కేవీ సబ్ స్టేషన్ నుండి మరొక 33/11కేవీ సబ్ స్టేషన్‌కు, అలాగే ఒక 33/11 కేవీ సబ్ స్టేషన్ నుండి మరొక 132/33 కేవీ సబ్ స్టేషన్‌కు, ఇదే విధంగా 33కేవీ లైన్ నుండి మరొక 33కేవీ లైన్ కు మధ్య అనుసంధానంగా ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా అందచేయడం సులువుగా ఉంటుంది.దీనివలన విద్యుత్ వినియోగదారులకు అంతరాయాలు లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయుటకు వీలు కలుగుతుందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ పరిధిలో ఉన్నటువంటి 14 (33/11కెవి) సబ్ స్టేషన్లలో 14 (33 కెవి) లైన్లలో ఇంటర్ లింకింగ్ వ్యవస్థను చేపట్టడం జరిగిందని, ఇంకను 12 (33/11కెవి) సబ్ స్టేషన్లు, 12 (33కేవీ) లైన్లు లను గుర్తించి వాటిని ఏర్పాటు చేయుటకు తగిన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు.

## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత



చుంచుపల్లి, ఫిబ్రవరి 10 - ప్రభాతవార్త:

మార్పు కోసమే కొల్లి ఫౌండేషన్ ప్రయత్నం అని, ఒత్తిడిని జయించి ఉత్తీర్ణతను సాధించాలని కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్పన చౌదరిఅన్నారు. విద్యా ఉద్యోగం, ఉపాధి రంగాలలో అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు కొల్లి పాండేషన్ ఆధ్వర్యంలో దీన్ని



ప్రయత్నాన్ని ప్రారంభించామని అన్నారు. సోమవారం మండలంలోని సర్వారం, హేమచంద్రాపురం, పెనగడప, రుద్రంపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు సుమారు 250 మందికి పరీక్ష ప్యాడ్ లను ఉచితంగా అందజేశారు. విద్యార్థుల్లో దాగిన భయాందోళన ప్రారద్రోలాలని పరీక్షలు పక్కదృందీగా రాసి ఉత్తీర్ణత సాధించి ఉపాధ్యాయులకు పిల్లల తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొల్లి ఫౌండేషన్ జిల్లా కో ఆర్డినేటర్ రూప్లా నాయక్ వాలంటీర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికను మోసగించిన వ్యక్తిపై ఫోక్సో కేస్ నమోదు

చండ్రుగొండ ప్రభాతవార్త

మండలంలోని ఓ గ్రామానికి చెందిన 17 ఏళ్ల మైనర్ బాలికను మోసగించి వ్యక్తిపై కేసు నమోదు . పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి చంద్రుగొండ మండలంలోని ఇదే మండలానికి చెందిన రావికంపాడు గ్రామానికి చెందిన యువకుడు 17 ఏళ్ల మైనర్ బాలికను పెళ్లి చేసుకుంటానని నమ్మించి తనను లోబర్చుకుని తన కామ కోరికలు తీర్చుకున్న యువకుడు ముఖం చాటేసి పెళ్లి చేసుకోనంటూ నిరాకరించడంతో బాలిక తల్లి ఫిర్యాదు మేరకు ఆ యువకుడు పై రేప్ ఫోక్సు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసినట్లు ఏ ఎస్ఐ పాపయ్య తెలిపారు

## పోడు సాగులో ఉచితంగా వ్యవసాయ బోర్లు, సోలార్ మోటర్లు మంజూరు చేయాలి..



లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 10 - ప్రభాతవార్త:

ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సాగులో ఉన్న పోడుభూముల కు సోలార్ బోర్లు , పంపు సెట్లుల మంజూరు చేయాలని, మిగిలిన పోడు భూములకు పట్టాలు మంజూరు చేయాలని పోడు రైతులతో కలిసి సోమవారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు సనప కోటేశ్వర రావు మాట్లాడుతూ... జిల్లాలో ఉన్న పోడు భూముల లో సాగుకు అనుకూలంగా ఉండడం కోసం నీటి ఎద్దడి లేకుండా చూడాలని, పోడు భూమిని సాగు భూముగా మార్చాలి అంటే అందుకు పోడు వ్యవసాయం కోసం విద్యుత్ మరియు సోలార్ పంపులు, మోటర్లు, బోర్లు వేయాలని అందుకు సబ్సిడీ ద్వారా ఆదివాసీ రైతులకు ఉచిత విద్యుత్ లైన్‌లు, సోలార్ మోటర్లు మంజూరు చేయాలని అన్నారు. కార్యక్రమాల్లో తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊకె రామక్రిష్ణ, పాయం లక్ష్మినర్సు ,కోరం కృష్ణ , వర్స నరసింహా రావు, బొర్రా శంకర్, గొగ్గేల రమేష్ , పర్శిక పొట్టెయ్య, కుంజ రమేష్, సమ్మయ్య పాల్గొన్నారు...

## ప్రతి పంచాయతీని టీబి రహిత పంచాయతీ గా మార్చడమేలక్ష్యంగా పనిచేస్తున్నాం

తల్లాడ ప్రభాతవార్త

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల అంబేద్కర్ నగర్ పంచాయతీలో టీబీ వ్యాధిపై అవగాహన నిర్వహించి టీబీ వ్యాధి లక్షణాలున్న వారి నుంచి కల్లె నమూనాలు సేకరించడం జరిగింది. తల్లాడ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భాస్కర్ మాట్లాడుతూ మండలంలోని ప్రతి పంచాయతీని టీబి ఫ్రీ పంచాయతీగా మార్చడం కోసం టీబీ నిర్మూలన విభాగంలోని టీబి చికిత్స సూపర్వైజర్ సురేష్ ల్యాబ్ సూపర్వైజర్ సంజీవ్ కుమార్ వైద్య సిబ్బంది సహకారంతో పనిచేస్తున్నారని తెలియజేశారు అలాగే అంబేద్కర్ నగర్ గ్రామపంచాయతీని టీబి ఫ్రీ పంచాయతీగా మార్చడం కోసం కృషి చేస్తున్నారని అందుకు ప్రజలు టీబీ వ్యాధిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని టీబీ వ్యాధి లక్షణాలు ఉన్నవారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి టీబీ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని టీబి రాకుండా ఉండడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన ఆహార పదార్థాలు గురించి వివరించారు టీబీ వ్యాధికి సంబంధించిన మందులు పరీక్షలు పూర్తి ఉచితంగా ప్రభుత్వ అందిస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ పెద్ద పుల్లయ్య ,హెల్త్ విజిటర్ భద్రమ్మ ఆశా కార్యకర్త సునీత అంగన్వాడి ఆయమ్మ పాల్గొన్నారు

# ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## సమ్మె సన్నాహక గేట్ మీటింగ్ లో జేఏసీ నాయకులు

మధిర ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు ఆర్టీసీ కార్మికులను రెగ్యులర్ చేయడంతో పాటు అపరిస్కృతంగా ఉన్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆర్టీసీ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం సమ్మె సన్నాహక గేట్ మీటింగ్ డిపో జేఏసీ చైర్మన్ షేక్ నాగుల్ మీరా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే. అరుణకుమారి, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం రామచంద్ర రావు మాట్లాడుతూ గత నెల 27న రాష్ట్ర రితిది ఆధ్వర్యంలో సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని. సమ్మె నోటీసుపై ప్రభుత్వ, యాజమాన్యాలు నిరంకుశంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేయవలసి వస్తుందని తెలియజేయడం జరిగిందని అన్నారు. సోమవారం కార్మిక శాఖ చర్చలకు పిలిచినారని, ఈ చర్చలలో యాజమాన్యం సానుకూల నిర్ణయం తీసుకొనకపోతే సమ్మె చేయటానికి వెనకాడ బోమని అన్నారు. ఆర్టీసీలో ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని, 2021 వేతన సవరణ వెంటనే అమలు చేసి వాటి ఎరియర్స్ తో పాటు 2017 వేతన సవరణకు సంబంధించిన అలవెన్స్లను పెంచి ఏరియల్స్ ను చెల్లించాలని, ఎలక్ట్రికల్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆర్టీసీ సంస్థకు ఇవ్వాలని, జేబీఎం సంస్థ ద్వారా ఎలక్ట్రికల్ బస్సుల ప్రవేశాన్ని నిలిపివేయాలని కోరారు. గత పది ఏళ్లుగా అన్యాయంగా సస్పెండ్ రిమోల్ అయిన కార్మికులందరికీ ఉద్యోగాలు ఇవ్వాలని, ఇప్పటివరకు రిటైర్ అయినటువంటి కార్మికులకు ఇవ్వాల్సిన అన్ని రకాల బకాయిలను వెంటనే చెల్లించాలని, అన్ని కేటగిరీల ఉద్యోగులకు సంపూర్ణ ఉద్యోగ భద్రత కల్పించాలని, కొత్త బస్సులను కొనుగోలు చేసి అన్ని రకాల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు., ఇరవై ఒక్క డిమాండ్లతో సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని మధిర డిపో ఉద్యోగులు కార్మికులందరూ జేఏసీ ఏ రోజు సమ్మె చేయమని పిలుపునిచ్చినా సమ్మె చేయటానికి సిద్ధంగా ఉండాలని కోరారు. జేఏసీ నాయకులు కే.అరుణకుమారి ఎం. రామచంద్ర రావు, ఎం .రామారావు, కె.కిషోర్ బాబు, బి .మురళీ కృష్ణ, వి.రామా కృష్ణ వివిధ సంఘాల నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

# న్యాయచైతన్య అవగాహన సదస్సు

. బోనకల్. ప్రభాతవార్త,,





బోనకల్లు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో జరిగిన న్యాయ చైతన్య అవగాహన సదస్సులో మధిర జూనియర్ సివిల్ జడ్జి కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ బాలికలకు పొక్సో చట్టం, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి టెన్త్, ఇంటర్ క్లాస్ పిల్లలకు వివరించారు. పౌష్టికరమైన ఆహారం తీసుకోవాలన్నారు. మంచిగా కష్టపడి, ఇష్టంతో చదవాలన్నారు. పిల్లలకు ఎలా చదవాలి లాలో ముఖ్యమైనటువంటి పాయింట్స్ గురించి తెలియజేశారు. పాఠశాల సిబ్బందిని అభినందించారు. అనంతరం వంట గది, డైనింగ్ హాల్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ సభ్యులు కోట వెంకట్, కన్నెపోగు వెంకటేశ్వర్లు (కే.వీ.ఆర్), ప్రిన్సిపాల్ పద్మావతి, కోర్టు సిబ్బంది వెంకన్న, మల్లేశం, ఉపాధ్యాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు...

# శైలో బంకరను తొలగించండి లేదా పునరావాసం కల్పించండి

సత్తుపల్లి ఫిబ్రవరి 10 ప్రభాతవార్త






సత్తుపల్లి పరిధిలోని జేవిఆర్ కిష్టారం ఓపెన్ కాస్ట్ గనుల్లో ఉత్పత్తి అయ్యే బొగ్గును రైల్వే వేగన్లలో లోడ్ చేసే సమయంలో వచ్చే దుమ్ము ధూళి ప్రభావానికి ఇబ్బందులు పడుతున్నామని కిష్టారం లోని ప్రజలు ఈ సమస్య పరిష్కరించాలనిసోమవారం రోడ్డుపై బైఠాయించి అనంతరం నిరాహార దీక్ష చేపట్టారు. బొగ్గు



లోడింగ్ సమయంలో సైలో బంకర్ నుంచి వచ్చే దుమ్ము ధూళి ప్రభావం మూలంగా వయోభేదం లేకుండా వీటి బారిన బడి గతంలో శ్వాస కోస వ్యాధులతో పలువురు మృత్యువాత గురయ్యారని ఊరు పక్కనే ఏర్పాటుచేసిన ఈ సైలో బంకర్ ని తొలగించాలని లేదా మాకు పునరావాసం అన్న కల్పించాలని కిష్టారంలోని అంబేద్కర్ కాలనీ, బీసీ కాలనీకి చెందిన ప్రజలు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. సత్తుపల్లి టు ఖమ్మం వైపు వెళ్లే ప్రధాన రహదారి కావడం మూలంగా రోడ్డు కిరువైపులా పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయి రాకపోకలు స్తంభించి పోయాయి. గ్రామస్తులు తమ సమస్యను పరిష్కరించాలని రోడ్డుపై బైఠాయించిన విషయం తెలుసుకున్న కొత్తగూడెం ఏరియాసేఫ్టీ అధికారి ము క్కపాటి వెంకటేశ్వరరావు ఎస్ ఓ టు జి ఎం కోటిరెడ్డి జే వి ఆర్, కిష్టారం, ప్రాజెక్టు అధికారులు ఎన్విఆర్ ప్రహ్లాదు ఎంవి నరసింహారావు, సిహెచ్ పి డి జి ఎం సోమశేఖర్ లు వచ్చి వారు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 10 రోజులలో దుమ్ము ధూళి లేకుండా చేస్తామని అధికారులు గ్రామస్తులకు చెప్పటంతో, లోడింగ్ సైతం ఆ పది రోజులు వరకు ఆఫ్ చేయాలని గ్రామస్తులు అధికారులకు చెప్పటంతో దానికి అధికారులు నిరాకరించటంతో గ్రామస్తులు సైతం తమ సమస్య పరిష్కారం అయ్యేంతవరకు నిరాహార దీక్ష కొనసాగిస్తామని ప్రజలు అధికారులకు తిరిగి చెప్పారు. సైలో బంకరు సమీపంలోనే అంబేద్కర్ నగర్ బీసీ కాలనీ వాసులు టెంట్ ఏసీ నిరాహార దీక్షకు బాధితులు కూర్చున్నారు. ఈ నిరాహార దీక్ష రేపటి నుంచి కోన సాగిస్తామని పై కాలనీకి గ్రామస్తులు తెలిపారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## జిల్లాస్థాయి ఫిజికల్ టాలెంట్ దృష్టిలో ఈవెన్ విద్యార్థుల ప్రతిభ

మధిర ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



ఖమ్మంలోని జిల్లా సైన్స్ మ్యూజియం నందు సోమవారం నిర్వహించిన 10వ తరగతి ఫిజికల్ సైన్స్ జిల్లా టాలెంట్స్ లో మధిర టీవీఎం ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు తెలుగు, ఇంగ్లీష్ మీడియం రెండు విభాగాల నందు చింతోజు సాయి గౌతమ్, షేక్ సిరాజ్ జిల్లా మొదటి స్థానం సాధించారు. మండల స్థాయిలో రాణించి, జిల్లా స్థాయికి ఎంపిక కావడమే కాక జిల్లా స్థాయిలో మధిర పేరు ప్రఖ్యాతులు ఇనుమడింప చేసే విధంగా చక్కగా రాణించిన విద్యార్థులను లను మండల విద్యాశాఖాధికారి వై. ప్రభాకర్ అభినందించారు. విద్యార్థులకు శిక్షణ అందించి జిల్లాస్థాయిలో మొదటి స్థానం సాధించేలా కృషి చేసిన ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు వై. శ్రీనివాసరావును, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు అహ్మద్ ఖాన్ కు అభినందనలు తెలిపారు.

## 26 నుండి మహాశివరాత్రి తిరణాలు పూర్తయిన వేలం పాటలు



మధిర ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈనెల 26 నుండి మధిరలోని మహిమాన్వి తశ్రీ మృత్యుంజయ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో తిరుణాల నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో జగన్మోహన్రావు తెలిపారు. సోమవారం ఆలయ ఆవరణలో తాసిల్దార్ రాళ్లబండి రాంబాబు తో కలిసి తిరుణాలలో నిర్వహించే జాయింట్ వీల్ వేలం పాటను నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ ఈనెల 26 నుండి మార్చి 2 వరకు మహాశివరాత్రి ఉత్సవములను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తిరుణాలలో ఏర్పాటుచేసే జెయింట్ వీల్ నిర్వహించుకొను హక్కు, కొబ్బరి చిప్పలు ప్రోగు చేసుకుకొను హక్కు, లడ్డు ప్రసాదం, పులిహోర ప్రసాదం విక్రయించుకొనుటకు గాను బహిరంగ వేలం నిర్వహించడం జరిగిం దని తెలిపారు. మొగిలి నరసింహారావు రూ 23,70,000లకు దక్కించుకున్నట్లు తెలిపారు. కాగా ఈ ఏడాది నిర్వహించనున్న మహాశివరాత్రి ఉత్సవాలలో తాసిల్దార్ నేతృత్వంలో పోలీస్, విద్యుత్, అగ్నిమాపక శాఖ, మున్సిపాలిటీ, వైద్యశాఖ అధికారుల తో కలిసి సమన్వయ కమిటీతో పర్యవేక్షణ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దేవదాయ ధర్మదాయ శాఖ నియమాలకు అనుగుణంగా, అధికారుల పర్యవేక్షణలో ఉత్సవాల నిర్వహణ కు అవసరమైన ఏర్పాట్లను చేయడం జరుగుతుందని తెలిపారు. ఎప్పటిలాగే ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు వర్గాల ప్రజలు తమ తమ తోడ్పాటున అందించాలని, ఆయన కోరారు. ఇట్టి బహిరంగ వేళము పాట నందు మధిర తహసిల్దార్ ఆర్. రాంబాబు గారు, దేవస్థాన కార్యనిర్వాహణాధికారి కొత్తూరు జగన్ మోహన్ రావు గారు, పత్రికా ప్రతినిధులు, భక్తులు, టెండర్ దారులు మరియు దేవస్థానం సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# ఆటపాటలతో కూడిన విద్యావిధానం అవసరం

**ప్రముఖ న్యాయవాది కొల్లి సత్యనారాయణ**

**విద్యార్థులు సన్మార్గంలో నడచుకునే విధంగా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి**

**హార్వెస్ట్" విద్యాసంస్థల కరస్పాండెంట్ రవి మారుత్**

**అట్టహాసంగా హార్వెస్ట్ టెండర్ రూట్స్ వార్షికోత్సవ వేడుకలు**

*ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 10, (ప్రభాత వార్త):*






హార్వెస్ట్ టెండర్ రూట్స్ పాఠశాల 15వ వార్షికోత్సవ వేడుకలు పాకబండ బజార్లోని హార్వెస్ట్ ప్రాంగణంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ న్యాయవాది, ఎ.ఐ.ఎల్.యు. స్టేట్ ప్రెసిడెంట్, తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్ కొల్లి సత్యనారాయణ, హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ రవిమారుత్, హార్వెస్ట్ ప్రిన్సిపల్ ఆర్. పార్వతీరెడ్డి, టెండర్రూట్స్ హెచ్. ఎం. అసీమా, ఎకడమిక్ ఇన్ చార్జ్ ఉష్మశ్రీ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కొల్లి సత్యనారాయణ మాట్లాడుతూ... మారుతున్న పరిస్థితులకనుగుణంగా విద్యావిధానంలో ఉన్నత ప్రమాణాలను పాటిస్తూ బోధించాలన్నారు. విద్యార్థులకు బోధించే విధానం అతి ముఖ్యమైనదని, చిన్నారులలో దాగిఉన్న సృజనాత్మక నైపుణ్యాలను వెలికితీసేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. హార్వెస్ట్ విద్యాసంస్థలు ఇటువంటి కృషి జరపడం అభినందనీయమన్నారు. హార్వెస్ట్" విద్యాసంస్థల కరస్పాండెంట్ రవిమారుత్ మాట్లాడుతూ చదువు అంటే పుస్తకాలు, అక్షరాలు మాత్రమే కాదని క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలవంటి ఇతర విజ్ఞానదాయక కార్యక్రమాలలో విద్యార్థులకు భాగస్వామ్యం కల్పిస్తే మరింత ఉన్నతంగా రాణిస్తారన్నారు. తల్లిదండ్రులు మార్కులుచూసి ఇతర విద్యార్థులతో పోల్చకుండా ఉండటం, పిల్లలపై భారం పెంచడం వంటివి చేయరాదని అన్నారు. మార్కులనేవి ప్రతిభ కొలమానం కావన్నారు. చిన్నతనంనుండే పిల్లలు వేటిపట్ల ఆసక్తి చూపుతారో వాటిని ప్రోత్సహిస్తూనే సన్మార్గంలో నడచుకునే విధంగా తల్లిదండ్రులు తగుజాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హార్వెస్ట్ విద్యాసంస్థలలో




అన్ని కార్యక్రమాలను ప్రోత్సహిస్తుం డటం సంతోషదాయకమన్నారు. అనంతరం హార్వెస్ట్ ప్రిన్సిపాల్ పార్వతీ రెడ్డి తమ విద్యాసంస్థల్లో చదువుతోపాటు శాస్త్ర, సాంకేతిక రంగాలకు సంబంధించి విద్యార్థులకు విలువైన అవగాహన కల్పించడంలో ఎప్పుడూ ముందుంటున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ హెడ్ మిస్ట్రెస్ అసీమా పలువురు నగర ప్రముఖులు విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐటిడిఏ గిరిజనులకు ఐటిడిఏ సహకారం అందిస్తాం

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*



అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఐటీడీఏ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి అర్జీలు స్వీకరించి తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు జీవనోపాధి పెంపొందించుకోవడానికి యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో సమర్పించిన అర్జీలను ప్రత్యేకమైన రిజిస్టర్లో ఆన్లైన్ ద్వారా నమోదు చేసి ప్రతి గిరిజన కుటుంబాలను విడతల వారీగా వారి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, ఏఓ సున్నం రాంబాబు, డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి చంద్రశేఖర్, ఎస్ డి సి రవీంద్రనాథ్, ఎస్ ఓ ఉదయ భాస్కర్, ఏ పి ఓ పవర్ వేణు, ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ఎల్ టి ఆర్ డిటీ మనిధర్, డి యం జె సి సి సమ్మయ్య,మేనేజర్ ఆదినారాయణ, మిషన్ భగీరథ ఏ ఈఈ నారాయణరావు, హెచ్ ఈ ఓ లింగ నాయక్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజేశ్వరి, జేడీఎం హరికృష్ణ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరిజ్ఞానం ఎంతో అవసరం

**-నూతన కంప్యూటర్ల నాణ్యతను పరిశీలించిన ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*



గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుకునే బాల బాలికలకు చదువుతో పాటు కంప్యూటర్ ద్వారా మేధాశక్తి మరియు వారిలో దాగివున్న ప్రతిభను పెంపొందించుకోవడానికి ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థిని విద్యార్థులకు కంప్యూటర్ ద్వారా అవగాహన కల్పించనున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం పీఎంఆర్సి భవనంలో గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలకు సరఫరా చేయడానికి కొనుగోలు చేసిన కంప్యూటర్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు చదువుతోపాటు కంప్యూటర్ ద్వారా వారి మేధాశక్తిని పెంపొందించుకోవడానికి ఐదవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు కంప్యూటర్ ద్వారా ప్రత్యేకంగా ఆన్లైన్ తరగతులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. దీనిలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు కంప్యూటర్ బేస్ లెవెల్, ఎక్సెల్ వర్డ్, మెయిల్స్, టైపింగ్, గేమ్స్, పజిల్స్, మైన్స్ పార్క్ ప్రోగ్రాం, పెయింటింగ్స్, కార్టూన్స్ మరియు ఇతర కంప్యూటర్ నాలెడ్జ్ కి సంబంధించిన అంశాలు కంప్యూటర్ ద్వారా విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం 90 కంప్యూటర్లు కంప్యూటర్లు లేని పాఠశాలలకు సరఫరా చేస్తున్నామని, ఏ పాఠశాలకు కంప్యూటర్లు అందిస్తున్నామో పాఠశాల పేరు, గ్యారెంటీ కార్డు అందించి ఆ పాఠశాల కంప్యూటర్లు నిర్వహించే ఉపాధ్యాయులచే రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని డిడి ట్రైబల్ వెల్ఫేర్ కు ఆదేశిస్తూ విద్యార్థినీ విద్యార్థులు అందరికీ కంప్యూటర్ లో పరిజ్ఞానం పెంపొందించుకునేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏసీఎంవో రమణయ్య, కంప్యూటర్ ఆపరేటర్లు రాజేష్, శేఖర్, రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల అభ్యున్నతికి ప్రణాళికాబద్ధంగా చర్యలు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన దివ్యాంగులతో చర్చించిన కలెక్టర్**

*ఖమ్మం, ఫిబ్రవరి 10, ప్రభాత వార్త :*

దివ్యాంగుల అభ్యున్నతికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమ సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు తమ సమస్యలు తెలుపుతూ వికలాంగుల హక్కుల పోరాట సమితి వినతి పత్రాన్ని అందించి ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి నందు ఆటో స్టాండ్ ఒకే సంఘానికి కాకుండా వివిధ సంఘాలకు లేదా టెండర్ రూపంలో ఇచ్చే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ దరఖాస్తు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ...ఖమ్మం కార్పోరేషన్ పరిధిలో బిజీ సెంటర్ లలో టీ టీ స్టాల్స్ ను ఏర్పాటు చేస్తున్నామని, పేద, దివ్యాంగ మహిళలకు



కూడా టీ స్టాల్స్ కేటాయిస్తామని, వివరాలు అందించాలని సూచించారు. దివ్యాంగుల కుటుంబ పరిస్థితులను, స్థితిగతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నూతనంగా అందించే ఇందిరమ్మ ఇండ్లలో కూడా దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం ద్వారా విడతల వారీగా ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాలు అందుతాయని, ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు. స్వయం ఉపాధి క్రింద యూనిట్ల ఏర్పాటుకు ఆసక్తి గల దివ్యాంగుల పేర్లు, దరఖాస్తులు అందించాలని, మహిళలు ఎవరైనా ఉంటే మహిళా శక్తి క్రింద అందిస్తామని, పురుషులకు ఇతర పథకాల క్రింద, బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. స్వయం ఉపాధి యూనిట్ల గ్రౌండింగ్ కంటే ముందే దివ్యాంగులు ఏర్పాటు చేసే వ్యాపారం పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. జిల్లాలో మహిళా శక్తి క్రింద మహిళలకు వ్యాపారాలు చేయడం పట్ల శిక్షణ అందిస్తున్నామని, ఆసక్తి గల దివ్యాంగులు ఉంటే వారికి కూడా లాభసాటిగా వ్యాపారాలు చేయటం, అవసరమైన అనుమతులు, పెట్టుబడి, మార్కెటింగ్ తదితర అంశాలపై శిక్షణ అందించేందుకు చర్యలు చేపడతామని అన్నారు. కలెక్టరేట్ వద్ద దివ్యాంగుల కోసం ర్యాంప్ ఏర్పాటు చేశామని, దివ్యాంగుల సహాయార్థం ప్రత్యేకంగా సిబ్బందిని సైతం నియమించడం జరిగిందని అన్నారు. నగరంలో వచ్చే మాల్స్, ఇతర నిర్మాణాలకు కూడా ర్యాంపులు ఉంటేనే అనుమతులు జారీ చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పథకాలు, స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు, ఉపాధి కల్పనకు గల అవకాశాలపై దివ్యాంగులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, దివ్యాంగులు, తదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా పర్ణశాల రామయ్య మాస కళ్యాణం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానానికి అనుబంధ ఆలయం అయిన దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల దేవస్థానం నందు సోమవారం పునర్వసు నక్షత్రంను పురస్కరించుకుని అర్చకస్వాములు స్వామివారికి మాస కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. ముందుగా స్వామివారికి విశేష తిరుమంజనం నిర్వహించి,



సాంప్రదాయానుసారంగా అన్ని వైదిక కార్యక్రమాలను అర్చక సిబ్బంది ఆచరించి స్వామివారికి కల్యాణం నిర్వహించారు. ఇట్టి కల్యాణ మహోత్సవమును భక్తులు అధిక సంఖ్యలో తిలకించి స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. భక్తులకు చక్కెరపొంగలి ప్రసాదాన్ని అందజేశారు. కల్యాణ ఉభయదాతలుగా శ్రీరంగం నరసింహాచార్యులు దంపతులు పాల్గొన్నారు. రూ. 2260 లు భక్తులు కల్యాణ కట్నములుగా స్వామివారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇంచార్జి అనిల్ కుమార్, శేషం కిరణ్ కుమారాచార్యులు, ముఖ్య అర్చక, ప్రతాపురం భార్గవాచార్యులు, శ్రీరంగం వెంకటాచార్యులు, నల్లదీగల నరసింహాచార్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**అధికారులు సమయపాలన పాటించాలి**

**ప్రజావాణికి గైర్హాజరైన అధికారులకు నోటీసులు జారీ**



**ఖమ్మం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :**

ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, డి.ఆర్.ఓ. ఏ. పద్మజ, డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, అనుమతి లేకుండా గైర్హాజరు అయిన అధికారులకు నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లకు సమాచారం అందించి వారి అనుమతి లేకుండా జిల్లా అధికారులు హెడ్ క్వార్టర్ వదిలి వెళ్ళడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. అధికారులకు శాఖాపరమైన సమావేశాలు హైదరాబాద్ లో ఏవైనా ఉంటే ముందుగా జిల్లా యంత్రాంగం అనుమతి తీసుకోవాలని, ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు ఉదయం సమయానికి వచ్చి అందుబాటులో ఉండాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు అందుబాటులో లేని సమయంలో, సీనియర్ అధికారి ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలని, ప్రజలతో మర్యాదగా, జవాబుదారీతనంతో ప్రవర్తించాలని అన్నారు. ప్రజావాణికి సంబంధించి వచ్చిన అర్జీలను పరిశీలన చేసి పెండింగ్ లో లేకుండా అర్జీలను వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఖమ్మం నగరం పాకబండ బజార్ కు చెందిన జి. జాన్సీ తన కుమార్తె భవానికు శాశ్వత దృష్టి లోపం ఉందని, తన కూతురుకు 100 శాతం దృష్టి లోపం ఉన్నందున 100 శాతం వైకల్యంతో సదరం సర్టిఫికెట్ జారీ చేయగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరిం టెండెంట్ కు రాస్తూ పరీక్షించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం నగరానికి చెందిన బి. వినయ్ కుమార్ తనకు వికలాంగుల కోటాలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ పరిశీలించి అర్హత, అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం అర్బన్ మండలం పుట్ట కోటకు చెందిన డి. నర్సమ్మ తాను గత 50 సంవత్సరాలుగా పోడు వ్యవసాయం చేస్తున్నానని, తనకు పట్టా పుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గిరిజన సంక్షేమ అధికారికి రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎన్. అరుణ పాల్గొన్నారు.




**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లరల్, ఖమ్మం రూరల్**



## సేవా కార్యక్రమాలు ఆదర్శం

**నగర మేయర్**

**ఖమ్మం కార్పొరేషన్ ఫిబ్రవరి 10 ప్రభాత వార్త**

స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రం నందు ఏర్పాటు చేసి నఖమ్మం జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పులుకొల్లు నీరజ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించి, కెమెరా సృష్టికర్త శ్రీ లూయిస్ డాగురె గా చిత్రపటానికి పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ఒక్క ఫోటో ఎన్నో జ్ఞాపకాలను కళ్ళ ముందు ఉంచుతుంది. మధురమైన తీపి జ్ఞాపకాలను కళ్ళ ముందు ఉంచే కల ఫోటోగ్రాఫర్ వీడియో గ్రాఫర్లకే గుర్తింపు తీసుకొస్తుందన్నారు. మాటల్లో చెప్పలేనిది ఒక ఫోటో ద్వారా చూపించవచ్చుఅని అన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు, 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు 24వ డివిజన్ కార్పొరేటర్. వెంకట్ రెడ్డి (వ్యవస్థాపక అధ్యక్షులు) తెలంగాణ రాష్ట్ర ఫోటో వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం ఎస్.కె. హుస్సేన్ (అధ్యక్షులు) తెలంగాణ రాష్ట్ర ఫోటో మరియు వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం లడే రవి (ప్రధాన కార్యదర్శి) తెలంగాణ రాష్ట్ర ఫోటో మరియు వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం. మాధవ రెడ్డి (కోశాధికారి) తెలంగాణ రాష్ట్ర ఫోటో వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం. రాపర్తి శ్రీనివాస్ గౌడ్ ( మాజీ ప్రధాన కార్యదర్శి) తెలంగాణ రాష్ట్ర ఫోటో మరియు వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం. లింగమూర్తి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీ కన్నెగొండ్ల అశోక్ తెలంగాణ రాష్ట్ర యల్.ఐ.డి. ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు. దేవర నాగరాజు మాజీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కమఠం రఘు పాల్గొన్నారు.

## ఈర్లపూడి గ్రామంలో యాదగిరి సంస్మరణ సభ

**రఘునాథపాలెం ఫిబ్రవరి 10 ప్రభాత వార్త**

రఘునాథపాలెం మండలం. ఈర్లపూడి. గ్రామంలో కే యాదన్న సంస్మరణ సభ నిర్వహించడం జరిగింది. సభను ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకురాలు ఆవుల మంగతాయి మాట్లాడుతూ.. నిజాంబాద్ జిల్లాలో యాదన్న అనేక పోరాటంలో పాల్గొని కష్టనష్టాలు ఓర్చుకొని చివరి వరకు విప్లవోద్యమంలో తనకంటూ ఒక స్థానం సంపాదించుకున్న పీడిత ప్రజా నేత కామ్రేడ్ యాదన్న విప్లవోద్యమ నిర్మాణంలో ఓ స్తంభం లాంటివాడు పెత్తందారి దోపిడీకి వ్యతిరేకంగా వేలాది పోరాటాలు నిర్వహించార అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రఘునాథపాలెం మండలం కార్యదర్శి కెలోత్. లక్ష్మణ్ డివిజన్ నాయకులు పుప్పాల రామారావు కే లోత్ వెంకన్న షేక్ మదర్ సాహెబ్ ఆడేపు సత్యం ఇస్లావత్ రమేష్ కరికాల రామయ్య కోనపుడి సుగుణ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రియదర్శినిలో ఏఐఎంఎల్ డేటా సైన్స్‌పై వర్క్ షాప్

**ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 10, ప్రభాత వార్త:**

ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలలో ఆర్ డి ఐ ఓ సౌజన్యంతో ఏఐఎంఎల్ , డేటా సైన్స్ పై ఐదు రోజుల వర్క్ షాప్ ను సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ చాట్‌బాట్‌ల వంటి సంభాషణాత్మక ఏ ఐ వ్యవస్థలను అభివృద్ధి చేయడంలో ఏఐఎంఎల్ కీలక పాత్ర పోషిస్తోందని అయితే డేటా సైన్స్ పెద్ద డేటాసెట్‌లను విశ్లేషించడం ద్వారా ఈ వ్యవస్థలకు శిక్షణ ఇవ్వడానికి , మెరుగుపరచడానికి పునాదిని అందిస్తుందని, చివరికి వివిధ పరిశ్రమలలోని వినియోగదారులతో మరింత ప్రభావవంతమైన వ్యక్తిగతీకరించిన పరస్పర చర్యలను అనుమతిస్తుందని అన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్ డి ఐ ఓ సంస్థ ప్రతినిధి నామ కార్తీక్ మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏఐ డేటా సైన్స్ చాలా ముఖ్యమైనవని ఎందుకంటే అవి ఉద్యోగ మార్కెట్లో బాగా కోరుకునే నైపుణ్యాల సమితిని



అందిస్తాయని, వివిధ పరిశ్రమలలో సంక్లిష్ట సమస్యలను పరిష్కరించడానికి పెద్ద డేటాసెట్‌లను విశ్లేషించడానికి అర్థం చేసుకోవడానికి వీలు కల్పిస్తాయని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ సాంకేతిక పురోగతి విద్యార్థులకు వారి కెరీర్‌లను నిర్మించుకోవడానికి చాలా ముఖ్యమైంది అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ, , సి ఎస్ సి విభాగాధిపతి ఇంజమ్ నరసింహారావు, సి ఎస్ ఎం ఎ ఐ డి విభాగపతి ఎం వెంకటేశ్వరరావు, ఈసీఈ విభాగాధిపతి దాసరి రమేష్, ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ పి విజయలక్ష్మి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలి : ఇంచార్జి కమిషనర్

**ఖమ్మం కార్పొరేషన్ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**



ప్రజావాణి సందర్భంగా సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో తిదిలితీ ఇన్చార్జి కమిషనర్ గారు డాక్టర్ పి శ్రీజ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో వచ్చిన వినతులని త్వరగా పరిష్కరించేలా చూడాలని సంబంధిత అధికారులు ఆదేశించడం జరిగినది. ప్రజావాణి కోసం వచ్చే అభ్యర్థులు అందరికీ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తక్షణమే పరిష్కారమయ్యే సమస్యలను ఇదే రోజు పరిష్కరించేలా అన్ని డిపార్ట్మెంట్ చొరవ తీసుకొని పనిచేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించడం జరిగినది.

## రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలి

**పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు**

**డాక్టర్ నాగేశ్వరరావు**

**ఖమ్మం ఫిబ్రవరి 10, ప్రభాత వార్త:**

పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ ను పూర్తి స్థాయిలో తక్షణమే విడుదల చేయాలనీ ,ఖమ్మం జిల్లా కేంద్రం లో ప్రభుత్వ జనరల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని ..జార్జిరెడ్డి పి. డి.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.ఎస్.నాగేశ్వర రావు డిమాండ్ చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్



సోమవారం ఏర్పాటు చేసిన విలేకరల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను చెల్లించని కారణంగా విద్యార్థులు, కళాశాల యాజమాన్యాల తీవ్ర మానసిక వేదనకు గురి అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ప్రజల చిరకాల వాంఛ గా మారిన ప్రభుత్వ యూనివర్సిటీ ఏర్పాటు పై ప్రకటన చేయాలని కోరారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జనరల్ యూనివర్సిటీ ఏర్పాటుకు జిల్లా మంత్రులు బాధ్యత తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ అసెంబ్లీ సమావేశాలలో జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ,తుమ్మల నాగేశ్వరరావు ,రాష్ట్ర ముఖ్యమంత్రి తో స్పష్టమైన ప్రకటన చెప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఖమ్మం జిల్లాలో అనుమతులు లేకుండా, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న విద్యా సంస్థలపై, కోచింగ్ సెంటర్, అకాడమీలపై చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు. ఉన్నత అధికారులు పారదర్శకంగా తనిఖీలు నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. పై అంశాలపై జార్జిరెడ్డి పి డి ఎస్ యు దశల వారీగా పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. విలేకరుల సమావేశంలో పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు మందా సురేష్, సహాయ కార్యదర్శి సి.ఎచ్.అజయ్, నాయకులు శ్యామల, కైఫ్, ఇందు, శ్రావణి, అనిత, నాగరాజు,రాజేష్, గోపి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## దంసలాపురం వంతెన వద్ద ప్రమాదాల నియంత్రణకు చర్యలు

**ట్రాఫిక్ ఏసిపి బాణాల శ్రీనివాసులు**

**క్రైమ్ ఖమ్మం ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :**

ఖమ్మం నగర ట్రాఫిక్ పరిధిలోని ఖానాపూర్ హవేలీ పోలీస్ స్టేషన్ దమ్సాపురం బ్రిడ్జి వద్ద జరుగుతున్న ప్రమాదాల నియంత్రణకు చర్యలు చేపట్టారు, సోమవారం నగర శివారులోని ఈ బుజ్జి వద్ద ఇటీవల కాలంలో జరుగుతున్న ప్రమాదాలపై ట్రాఫిక్ ఏసిపి బాణాల శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘటన ప్రాంతాన్ని పరిశీలించారు వంతెనగ ఇరువైపున ప్రమాద సూచిక బోర్డులు తోపాటు వంతలపై రంబుల్ ట్రిప్స్ స్పీడ్ లిమిట్స్ బోర్డులు డీప్ కరువు బోర్డులు ఏర్పాటు చేయనున్నారు, వంతెన కింద వంతెన కిరువైపుల ప్రమాద నివారించేందుకు ఉపక్రమించినట్లు పేర్కొన్నారు.




# మాలమహానాడు నూతన కమిటీ ఎన్నిక

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 10 : మణుగూరు మండల మాల మహానాడు నూతన కమిటీని ఎన్నుకున్నట్లు సోమవారం తెలిపారు. మణుగూరు మండల కేంద్రంలో మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశంలో నూతన కమిటీ ఎన్నిక జరిగిందని, మణుగూరు మండల నూతన అధ్యక్షులుగా వేర్పుల వేర్పుల నరేష్, ప్రధాన కార్యదర్శిగా బూర్గుల సతీష్, గౌరవఅధ్యక్షులుగా మద్దెల భద్రయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్లుగా దాసరి వెంకట్, వేర్పుల సురేష్, ఉపాధ్యక్షులుగా బూర్గుల సంజీవరావు, సబ్బతి ఏసురత్నం, ముల్క నరేష్, సహాయ కార్యదర్శులుగా వేమూరి రవి, పప్పుల ప్రసాద్, కోశాధికారిగా



చింతమల్ల రమేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా తోట ప్రసాద్, చెలికాని రామకృష్ణ, ఉల్లోజి బాబూరావులతో పాటు మరో 10మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు వేర్పుల నరేష్, బూర్గుల సతీష్‌లు మాట్లాడుతూ మాలలకు ఎలాంటి ఆపదవచ్చిన ముందుంటామన్నారు. తమపై నమ్మకంతో మండల అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికీ, ముఖ్యంగా మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య, రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లుకు కృతజ్ఞతలు తెలిపారు. మాలల సామాజిక వర్గం ఐక్యతకు, అభ్యున్నతి గురించి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అన్ని గ్రామాల్లో మాలలను ఏకం చేసి వారిని కలుపుకుని సమన్వయంతో ముందుకు సాగుతామని అన్నారు. ఈ సమావేశంలో దాసరి ఏసు రత్నం, కందుకూరి యాకోబు, రామకృష్ణ, గొడిశాల నాగమల్లు, వేర్పుల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యేను కలిసిన జాతర నిర్వహణ కమిటీ సభ్యులు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 10 :



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును సోమవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ప్రజా భవన్ నందు శ్రీభవాని లింగమంతుల స్వామి జాతర నిర్వహణ కమిటీ సభ్యులు కలిసి ఈనెల 16,18,17తేదీల్లో అశ్వాపురం, మణుగూరు మండలాల్లోని రేగులగండి గ్రామంలోజరగనున్న జాతరకు ఆహ్వానించారు. తొలుత జాతర ప్రచార కరపత్రాన్ని ఎమ్మెల్యే పాయం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాతర నిర్వహణ కమిటీ అధ్యక్షులు మద్ది పెద్దిరాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి మంగి మల్లిఖార్జున్ యాదవ్, కోశాధికారి శేషయ్యయాదవ్, మణుగూరు, అశ్వాపురం మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులు జమచేయాలి

**-మణుగూరు మండల**

**బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 10 :



రాష్ట్ర ప్రభుత్వం రైతుల వద్ద తీసుకున్న సన్నధాన్యంకు రూ. 500 బోనస్ డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేయాలని మణుగూరు మండల బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్. పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు అన్నారు. ఆయన సోమవారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. ఇప్పటికీ రైతుల దగ్గర ధాన్యం సేకరించి 45 రోజులు అవుతున్నప్పటికీ బోనస్ డబ్బులు ఇవ్వకపోవడంతో రైతులు పీఏసీఎస్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వం ప్రకటించిన క్వింటాకు రూ.500 చొప్పు న బోనస్‌ను తక్షణమే రైతుల ఖాతాల్లో జమచేయాలని ఆయన కోరారు.

## విద్యార్థుల క్షేత్ర పర్యటన

మణుగూరు,ప్రభాతవార్త, ఫిబ్రవరి 10 : మణుగూరు టీజీటీడబ్ల్యూయూఆర్‌జేసీ(జీ) విద్యార్థులకు సోమవారం క్షేత్ర పర్యటన(ఫీల్డ్‌ట్రిప్) నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లాలోని పాల్వంచలో గల కిన్నెరసాని డ్యామ్, కొత్తగూడెం ప్రభుత్వ మెడికల్ కాలేజీ, జిల్లా కలెక్టరేట్, మణుగూరు అర్బన్ పార్కులను విద్యార్థులు సందర్శించగా అధ్యాపకులు, ఉపాధ్యాయులు పరిసరాల విజ్ఞానం, సైన్స్, పర్యావరణం, అడవులు, అన్ని ప్రభుత్వం శాఖల అధికారుల పరిపాలనతో పాటు సాంఘిక అంశాలపైన అవగాహన కల్పించారు. ముఖ్యంగా వాటి ప్రాముఖ్యతను విద్యార్థులకు ఫీల్డ్‌ట్రిప్‌లో వివరించారు. ప్రత్యేకంగా 4 బస్సుల్లో 210 మంది విద్యార్థులను ఈ ఫీల్డ్ ట్రిప్‌కు తీసుకెళ్లినట్లు ప్రిన్సిపాల్ రాణి తెలిపారు. అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బదిలీ ఎంపిడివోకు ఘన సన్మానం

పినపాక ప్రభాత వార్త, ఫిబ్రవరి 10.



మండల ప్రజల సహకారం మరువలేనిదంటూ ఎంపిడివో రామకృష్ణ అన్నారు. మండలంలో ఎంపీడీవో గా విధులు నిర్వహించి ఇటీవలే బదిలీపై ఖమ్మం వెళ్లిన రామకృష్ణను స్థానిక మండల అధికారులు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఎంపీడీవో కార్యాలయంలో తాసిల్దార్ అద్దంకి నరేష్,ఎంపీడీవో సునీల్ కుమార్, ఎంపీఓ వెంకటేశ్వరరావు , ఏపీఓ వీరభద్రస్వామి సిబ్బందితో కలిసి సత్కరించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ఎంపీడీవో రామకృష్ణ మండలంలో స్థానిక ప్రజలకు అందించిన సేవలు అభినందనీయమన్నారు.అధికారులందరూ ఆయనతో గల అనుబంధాన్ని, విధినిర్వహణలో అందించిన సేవల గురించి కొనియాడారు. అనంతరం ఎంపీడీవో రామకృష్ణ మాట్లాడుతూ అధికారులకు బదిలీలు సర్వసాధారణం అని తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. గ్రామపంచాయతీ సెక్రటరీలు, పంచాయతీ సిబ్బంది, కార్యాలయం సిబ్బంది ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏపీఓ తాతారావు, గ్రామపంచాయతీ సెక్రటరీలు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రమ్యంగా రామయ్య నిత్య కళ్యాణ మహోత్సవం

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో సోమవారం స్వామివారికి అత్యంత రమ్యంగా గా నిత్య కళ్యాణం వైదిక పెద్దలు నిర్వహించారు. ముందుగా కోవెల తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ అభిషేకం నిర్వహించారు. అనంతరం యదా విధిగా జరిగే నిత్య పూజాది కార్యక్రమాలు సేవా కాలం నిత్యబలిహరణం నిర్వహించారు అనంతరం స్వామివారికి యజ్ఞోపవీత ధారణ, అమ్మవారికి యోక్త్ర ధారణ నిర్వహించి నిత్య కళ్యాణం ఘట్టాన్ని శాస్త్రోక్తంగా ఏర్పాటు చేసి కళ్యాణమూర్తులను ముత్తంగి అలంకారం లో అలంకరింప చేసి బేడా మండలంలో ఆసీనులుగా ఉంచి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కళ్యాణం చేయించుకున్నారు. తదుపరి మూలవిరాట్లను దర్శించుకొని లడ్డు ప్రసాదాన్ని స్వీకరించారు.

## జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఐటీడీఏ ఏపీవో

**- భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి**

**- అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

కరకగూడెం,ప్రభాత వార్త:



మండలంలోని చిరుమల్ల గ్రామంలో జరిగే వనదేవతల జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఐటీడీఏ ఏపీవో డేవిడ్ రాజ్ అన్నారు. సోమవారం జాతర ఏర్పాట్లను పరిశీలించి అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఆలయ కమిటీ సమన్వయంతో అన్ని శాఖల అధికారులు జాతర ఏర్పాట్లు పూర్తి చేశారని ఏర్పాట్ల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఐటీడీఏ పీవో ఆదేశాలతో ఏర్పాట్లు అనుకున్న స్థాయిలో పూర్తయ్యాయని ఆయన తెలిపారు. మూడు రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, త్రాగునీరు, పారిశుద్ధం విద్యుత్ లైన్లో ఏర్పాటుచేసి ఆలయాన్ని విద్యుత్ కాంతులతో నింపామని ఆయన తెలిపారు. ఐటీడీఏ ఇంజనీరింగ్ విభాగం, ఆర్డబ్ల్యూఎస్ విభాగం, ఎంపీడీవో కార్యాలయం, పోలీస్ శాఖ, వైద్యశాఖ, ఆలయ కమిటీ, సమన్వయంతో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను కోరారు. సమస్యలు ఉంటే తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని పిఒ తో చర్చించి సమస్యల త్వరితగతిన పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. గుడికి బోర్వెల్, కాంపౌండ్ వాల్, స్నానాల ఘట్టాలు, త్రాగునీరు, షెడ్లు, సత్తర్ నిర్మించాలని మాజీ శాసనసభ్యులు మాజీ జడ్పీ చైర్మన్ చందా లింగయ్య కోరారు, ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన జాతరకు ఈ సంవత్సరం ఐటీడీఏ పీవో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తాత్కాలిక ఏర్పాట్లు పూర్తయ్యాయని, గుడికి సంబంధించిన శాశ్వత పనులు గురించి, చందా లింగయ్య తెలిపిన ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి అందజేస్తామని ఆయన తెలిపారు.అధికారులందరూ జాతరను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దేవ వర కుమార్, తహసిల్దార్ నాగప్రసాద్, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రాజేందర్, ఐ టి డి ఎ డి ఈ మధుకర్, ఏఈ యోగేశ్వరరావు, జూనియర్ అసిస్టెంట్లు వెంకటేశ్వర్లు, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ తిరుమలేష్, డి ఈ బ్రహ్మదేవ్, ఏఈ విజయ్ కృష్ణ, కార్యదర్శులు, రామకృష్ణ, రవి, మారుతి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ,ద్విచక్ర వాహనం ఢీ

**- వ్యక్తికి తీవ్ర గాయాలు.**

కరకగూడెం, ప్రభాత వార్త: మండలంలోని చొప్పల పంచాయితీ మురికిమడుగు వద్ద ప్రధాన రహదారిపై సోమవారం ట్రాక్టర్, ద్విచక్ర వాహనం ఎదురు ఎదురుగా ఢీకొని భట్టుపల్లి గ్రామానికి చెందిన ఖదీర్ అనే వ్యక్తికి తలకు తీవ్ర గాయమైంది.108 వాహనంలో కరకగూడెం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు.

# మోడల్ మార్కెట్ ను అందుబాటులోకి తీసుకురావాలి: కోరం

*ఇల్లెందు, ఫిబ్రవరి 10, (ప్రభాతవార్త):* ప్రహరీ గోడ నిర్మాణంతో పాటు షెడ్లను నిర్మించి త్వరగా మోడల్ మార్కెట్ ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య అధికారులను ఆదేశించారు. పట్టణంలోని మోడల్ మార్కెట్ ను సోమవారం ఆయన పరిశీలించారు. సరైన వసతులు లేక కూరగాయల వ్యాపారస్తులు అనేక ఇబ్బందులు పడుతుండడంతో ప్రభుత్వం అన్ని హంగులతో కూడిన మోడల్ మార్కెట్ ను నిర్మించింది అన్నారు. మార్కెట్లోని కింది గదులను కూరగాయల వ్యాపారస్తులకు



కేటాయించామన్నారు. వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చిరు వ్యాపారస్తులు వ్యవహరించి ఇచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు, నియోజకవర్గ నాయకులు మడుగు



సాంబమూర్తి, బోళ్ళ సూర్యం మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, మాజీ ఎంపీటీసీ సురేందర్, మాజీ సర్పంచ్ రాము, నాయకులు పెండ్యాల రాజు, సతీష్, మూతి కృష్ణ, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు




# క్షయ వ్యాధి , కుష్టు వ్యాధులపై అవగాహన

*టేకులపల్లి, ఫిబ్రవరి 10, (ప్రభాతవార్త):* సులానగర్ గ్రామ పంచాయతీ పరిధిలో , ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల ప్రజలకు నిక్షయ్ శిబిర్ కార్యక్రమంలో క్షయ వ్యాధిపై ప్రజలకు అవగాహన , అనుమానితులకు క్షయ వ్యాధి నిర్ధారణ కొరకు తెమడ శాంపిల్స్ సేకరణ కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ గారు మాట్లాడుతూ క్షయ వ్యాధి రక్త ప్రసరణ జరగని గోరు వెంట్రుకలకు తప్పించి శరీరంలోని అన్ని భాగాలకు సోకడంతోపాటు ఎక్కువగా ఊపిరితిత్తులకు క్షయ వ్యాధి సోకుతుందని ఈ క్షయ వ్యాధి ఒక వ్యక్తి శరీరంలో స్వతహాగా పుట్టదని క్షయ వ్యాధితో ఉన్న వ్యక్తి దగ్గడం తుమ్మడం మాట్లాడడం బహిరంగ ప్రదేశాలలో ఉమ్మి వేయడం ద్వారా గాలిలో కలిసిన తుంపర్ల ద్వారా ఆరోగ్యవంతులకు ఈ క్షయ వ్యాధి సోకుతుందని ఒక క్షయ వ్యాధిగ్రస్తుడు సగటున 15 మంది ఆరోగ్య వంతులకు ఈ టీబీ వ్యాధిని అంటిస్తాడని కాబట్టి సమాజంలోని ప్రజలందరూ ఈ వ్యాధిపై అవగాహన పెంచుకొని చర్చించుకొని ఈ వ్యాధిని అంతం చేయడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు అన్ని రకాల వయసు వారికి వచ్చే ఈ వ్యాధి ముఖ్యంగా రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి దీర్ఘకాలిక వ్యాధులకు మందులు వాడుతున్న వారికి పోషకాహార లోపం ఉన్నవారికి మురికివాడల్లో నివాసం ఉండే వారికి కలుషితమైన గాలిలో నివసిస్తున్న వారికి మరియు పనిచేస్తున్న వారికి పొగ త్రాగే వారికి గుట్కాలు తినేవారికి ఎక్కువ శాతం ఈ వ్యాధి సోకుతుందని తెలిపారు ముఖ్యంగా 15 రోజులకు మించి దగ్గు జ్వరం ఆకలి లేకపోవడం బరువు తగ్గిపోవడం చంకల్లో గజ్జల్లో మరియు మెడ చుట్టూతా గడ్డలు దగ్గినప్పుడు రక్తం పడటం ఆయాసం లాంటి లక్షణాలు ఉన్న వారు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేపించుకుని త్వరితగతిన మందులు వాడినట్లయితే మరణం సంభవించకుండా ఉంటుందని మరియు ఇతరులకు ఈ వ్యాధి సోకకుండా అరికట్టవచ్చని తెలిపారు అంతేకాక ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన నిర్ధారణ పరీక్షలు చేసి ఖరీదైన సురక్షితమైన మందులు ఉచితంగా పంపిణీ చేయడంతో పాటు కల్చర్ పరీక్ష చేసి ఆ వ్యాధిగ్రస్తుడికి ఏ రకమైన మందులు ఇస్తే తగ్గుతుందో కచ్చితంగా అవే మందులు ఇవ్వడం జరుగుతుంది అని సాధారణ టీబీ కి అయితే ఆరు నెలలు మరియు డ్రగ్ రెసిస్టెన్స్ వచ్చిన ముదిరిపోయిన టీబీ కి 18 నెలలు వ్యక్తి బరువును బట్టి చికిత్స అందించడంతోపాటు వ్యాధిగ్రస్తుడు మందులు వాడే కాలానికి పోషకాహార నిమిత్తం ప్రతి నెల 1000 రూపాయలు కూడా రోగి బ్యాంక్ అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని వ్యాధి తగ్గేంత వరకు నిపుణులైన వ్యక్తుల సూచనలు సలహాలు రోగికి ఇవ్వడం జరుగుతుందని అంతేకాక ఆ కుటుంబంలోని మిగతా వ్యక్తులకు భవిష్యత్తులో క్షయ వ్యాధి రాకుండా ఉండడానికి ముందస్తు చికిత్స అందజేయడం జరుగుతుందని ఇలాంటి సౌకర్యాలు అన్నీ కూడా కేవలం ప్రభుత్వ ఆసుపత్రిలో మాత్రమే పూర్తి ఉచితంగా లభిస్తాయని వైద్యాధికారి తెలిపారు ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి ,పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, ఇల్లందు టీబీ యూనిట్ అధికారి శంకర్, పంచాయతీ కార్యదర్శులు పవిత్ర, శ్వేత, సూపర్వైజర్లు పోరండ్ల శ్రీనివాస్ ,నాగబండి వెంకటేశ్వర్లు ,కౌసల్య సింగ్ ,ఏఎన్ఎం అరుణకుమారి ,అంగన్వాడి టీచర్లు ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలను ప్రారంభించిన మడత

*ఇల్లందు అర్బన్, ఫిబ్రవరి 10, (ప్రభాతవార్త):*



పట్టణంలోని జెకె కాలనీ నందు గత రెండు రోజులుగా సిఈఆర్ క్లబ్ గ్రౌండ్ లో కొనసాగుతున్న పరశురామ్ మెమోరియల్ యూత్, ఆర్ అండ్ ఆర్ కాలనీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కెకె కప్ మూడవ రోజు క్రికెట్ పోటీలను సోమవారం ఇల్లందు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకొని కాసేపు క్రికెట్ ఆడి క్రీడాకారులకు నూతన ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా మడత వెంకట్ గౌడ్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యానికి ఎంతగానో తోడ్పడతాయన్నారు. క్రీడా పోటీలలో గెలుపోటములు సహజమని, గెలిచినవారు గర్వపడవద్దని, ఓడినవారు నిరుత్సాహ పడకుండా, ఓటమికి గల కారణాలను తెలుసుకొని మరల అవి పునరావృతం కాకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. పరశురాం మెమోరియల్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లా స్థాయిల టెన్నిస్ బల్ క్రికెట్ పోటీలను ఇల్లందులో ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ పోటీల నిర్వాహకులు, ఏక్తా హౌస్ టీం సభ్యులు పాల్గొన్నారు.

## కార్మిక పక్షపాతి ఏఐటీయుసి



*ఇల్లందు అర్బన్, ఫిబ్రవరి 10, (ప్రభాతవార్త):* కార్మిక పక్షపాతి ఏఐటీయుసి అని ఆ సంఘ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె. సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి యండి. నజీర్ అహ్మద్ లు స్పష్టం చేశారు. సోమవారం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఇల్లందు ఎస్ అండ్ పీసీ నూతన కార్యవర్గం పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఇల్లందు ఎస్ అండ్ పీసీ ఎస్ఎస్ఓ అంజిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి నూతన కమిటీని పరిచయం చేశారు. నూతనంగా ఎన్నికైన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. కమిటీ కార్మికుల సమస్యలపై నిత్యం స్పందించాలని భాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఫిట్ కార్యదర్శితో పాటు 11 మంది పిట్ డెలిగేట్స్ ను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్గనైజింగ్ కార్యదర్శి కొరిమి సుందర్, దాట్ల వెంకటేశ్వర్లు, టి. కామరాజు, రామస్వామి, హుసేన్, ఎస్. రవి, సురేష్ బాబు, నజీరుద్దిన్, ఎస్. తిరుపతి, జమీల్, వాసం వెంకటేశ్వర్లు, పాపారావు, ఆర్. జగదీష్ పాల్గొన్నారు.

## బేతంపూడి సొసైటీ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానానికి వినతి

*టేకులపల్లి, ఫిబ్రవరి 10, (ప్రభాతవార్త):* భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం బేతంపూడి సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్ పై అవిశ్వాస తీర్మానాన్ని కోరుతూ జిల్లా సహకార అధికారి సయ్యద్ ఖుర్షీద్ కు సొసైటీ డైరెక్టర్ వినతి పత్రం అందజేశారు.వినతి పత్రం అందజేసిన వారిలో సొసైటీ ఉపాధ్యక్షుడు కంభంపాటి శ్రీనివాస్ చౌదరి, సొసైటీ డైరెక్టర్లు ఉల్లోజి ఉదయ్,కృష్ణార్జున రావు,మోహనరావు,లక్కినేని శ్యామ్,బాలాజీ, కుమ్మరి లావణ్య,బానోత్ ఇస్తారి,చీమల లక్ష్మీనారాయణ ఉన్నారు. ఫిబ్రవరి 15 న సొసైటీ పాలక వర్గాల పదవీకాలం నేపధ్యం లో సొసైటీ డైరెక్టర్లు అవిశ్వాసానికి తెర లేపడం చర్చనియాంశంగా మారింది. ఇకపోతే లక్కినేని సురేందర్ రావు విత్తన కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.

## ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు

*టేకులపల్లి, ఫిబ్రవరి 10, (ప్రభాతవార్త):*



మండల కేంద్రంలోని కొత్తగూడెం ఇల్లందు ప్రధాన రహదారి తో పాటు బోడు ఎక్స్ రోడ్డు రోడ్డుకు ఇరువైపులా వాహనదారులు, వస్త్ర దుకాణదారులు, కూరగాయల షాపు యజమానులు, చిరు వ్యాపారస్తులతో పాటు పలు వ్యాపారస్తు నిర్వహించే వారు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎంపీడీవో రవీంద్రరావు, ఎస్సై పోగుల సురేష్ హెచ్చరించారు. ప్రధాన వీధుల్లో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతున్న నేపథ్యంలో సిబ్బందితో కలిసి పర్యటించారు. స్థానిక కొత్తగూడెం ఇల్లందు ప్రధాన రహదారి ఇరువైపులు ఉన్న షాపుల ఎదుట నిలబెట్టిన వాహనదారులకు బోడు ఎక్స్ రోడ్డు కూడలి తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ముఖ్యంగా దుకాణాల ముందు ఇష్టారీతిన వాహనాలు నిలిపి ఉంచడంతోనే ఇబ్బందులు ఎదురవుతున్నట్లు గుర్తించారు. దుకాణదారులకు ఒకటికి రెండుసార్లు హెచ్చ రించి పద్ధతి మార్చుకోకుంటే కేసులు నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. కూరగాయల అమ్మే వాళ్ళు తమ కూరగాయలను రోడ్డుమీదికి రాకుండా లోపటే ఏర్పాటు చేసుకోవాలని సూచిం చారు. బస్సులు నిలిపే ప్రదేశాల వద్ద ఆటోలు ఇష్టా రీతిన నిలవడంతో ఇబ్బందులు ఎదురవుతాయని, ఆటోలు క్రమపద్ధతిలో తిరిగేలా చర్యలు తీసుకోనున్నట్లు వారికి తెలియజేశారు. అనంతరం గ్రామపంచాయతీ సెక్రటరీ దీపికకు రెండు రోజులలో డ్రైనేజీ దాటి ఎవరైనా వ్యాపారం నిర్వహిస్తే నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ దీపిక, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చలి వేంద్రాన్ని ప్రారంభించిన సీఐ

*టేకులపల్లి, ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త):*



మండలంలోని బోరింగ్ తండా గ్రామంలో రాజస్థాన్ హోటల్స్ సుందర్ సింగ్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని టేకులపల్లి సిఐ తాటిపాముల సురేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రమేపీ వేసవికాలం రాబోతున్న సమయంలో ఒక మంచి ఆలోచన చేసి ప్రజలకు ఉపయోగపడే విధంగా అన్నం పెట్టలేకపోయినా గుప్పెడు నీలనైనా అందిద్దామని ముందుకు వచ్చి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన రాజస్థాన్ హోటల్ యజమాని అభినందించారు. ఈ కార్యక్రమంలో భీమా,భూక్య శ్రీను, కిషన్, బుక్యా చిన్ను తదితరులు పాల్గొన్నారు.

## భౌతిక రసాయన శాస్త్ర టాలెంట్ టెస్ట్‌లో గీత ప్రతిభ

*టేకులపల్లి, ఫిబ్రవరి 10, (ప్రభాతవార్త):*



సోమవారం న ఫిజికల్ సైన్స్ ఫోరమ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తరపున భౌతిక రసాయన శాస్త్ర సబ్జెక్టు టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది .ఈ టాలెంట్ టెస్ట్ యందు ప్రభుత్వ ఉన్నత పాఠశాల టేకులపల్లి పదవ తరగతి విద్యార్థిని ఎన్ .గీత ప్రథమ బహుమతి పొంది రాష్ట్ర స్థాయి పోటీకి అర్హత సాధించింది .ఈ విజయం సాధించినందుకు జిల్లా విద్యాశాఖాధికారి ఐన వెంకటేశ్వర చారి , పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం .శ్రీనివాస్ ,మిగతా ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు .భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు ఎమ్ .మోహన్ రావు ప్రత్యేక శ్రద్ధ చూపినందుకు ఈ విజయం సాధించామని ప్రధానోపాధ్యాయులు అభినందించారు.

## ఓటరు తుది జాబితా ప్రకటన

*దమ్మపేట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:*
త్వరలో జెడ్పీటిసి, ఎంపిపి ఎన్నికలు జరగనున్న నేపధ్యంలో మండలంలోని ఓటర్ల తుది జాబితాను మండల పరిషత్ అభివృద్ధి అధికారి సోమవారం ప్రకటించారు. దమ్మపేట మండలంలోని మొత్తం 17 ఎంపిటిసి స్థానాలకు గాను మొత్తం ఓటర్లు 44,867 కాగా ఇందులో పురుష ఓటర్లు 21367 ఉండగా, స్త్రీలు 23320 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు.

## పేద విద్యార్థులకు దుస్తులు పంపిణీ

*వైరా,ఫిబ్రవరి10,ప్రభాతవార్త:*



గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛందంగా సేవాసంస్థ ఆధ్వర్యంలో మండలంలోని పాలడుగు గ్రామంలో జిఎస్ఎస్ డే కేర్ సెంటర్‌లోని 85మంది నిరుపేద విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా నూతన వస్త్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద విద్యార్థిని, విద్యార్థులకు కొత్త బట్టలు పంపిణీ చేయడం చాలా సంతోషకరమని, ఇటువంటి సహాయాన్ని అందిస్తున్నటువంటి సంస్థకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. పల్లెగ్రామాల్లో పేద పిల్లలకు సహాయం చేయడానికి ఇటువంటి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇమ్మానేయేట్, చైల్డ్ కేర్ సెంటరర్ ఇంచార్జి మోదుగు వినోద్, సంస్థ ప్రతినిధులు మురళి కృష్ణారెడినడ, సతీష్ డే కేర్ సెంటర్ సిబ్బంది నవీన్, రాజేష్, మహబూబ్‌బి, మణి, గ్రామస్థులు పలువురు పాల్గొన్నారు.

## ఉత్పత్తి లక్ష్యాలను ముందుగానే పూర్తిచేసిన "కిష్టారం ఓసి "

*సత్తుపల్లి ఫిబ్రవరి 10 ప్రభాత వార్త*




మండల పరిధిలోని కిష్టారం ఓపెన్ కాస్ట్ గనిలో సంస్థ నిర్దేశించిన సమయం కంటే 51 రోజులు ముందుగానే టార్గెట్ ఉత్పత్తి లక్ష్యాలను సాధించి కొత్తగూడెం ఏరియా పరిధిలోని లక్ష్యాలను సాధించిన గనిగా కిష్టారం పేరు నిలబెట్టుకుంది. వివరాల్లోకెళ్తే 2024 25 ఆర్థిక ఉత్పత్తి లక్ష్యం 24 లక్షల టన్నులు గాను ఈ లక్ష్యం ఈనెల ఎనిమిదో తేదీ నాటికి పూర్తి చేసి అనుకున్న సమయం కంటే 51 రోజుల ముందుగానే ఉత్పత్తి లక్ష్యం పూర్తి చేసిన గనిగా పేరుపొందింది. ఈ సందర్భంగా ఓసి ప్రాజెక్టు అధికారి ఎంవీ నరసింహారావు సోమవారం ఏర్పాటు చేసిన ఓ ముఖ్య కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ లక్ష్యాలను ముందుగానే పూర్తి చేయటానికి దోహదపడ్డ ఉద్యోగులకు, డిఎల్ఆర్ కార్మికులు, సూపర్వైజర్స్ కు, టెక్నీషియన్స్ కు, యూనియన్ నాయకులకు అధికారులకు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ,కార్యక్రమంలో ఓసి మేనేజర్ బుడగం రామకృష్ణ ఇన్చార్జి పి ఈ ప్రసాదు అడిషనల్ మేనేజర్ బాబు ఏఐటీయూసీ కిషోర్, ఐఎన్టీయూసీ బాలాజీ, సంక్షేమ అధికారి విజయ సందీప్ హాజరైన వారిలో ఉన్నారు.

### టేకులపల్లి సంత ప్రాంతాన్ని సందర్శించిన అధికారులు

## "వార్త" కథనానికి స్పందన

*టేకులపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:*



టేకులపల్లిలో ప్రతీ శనివారం నిర్వహించే పశువుల సంత ప్రాంతాన్ని టేకులపల్లి ఎంపీడీఓ రవీందర్ రావు, ఎస్సై సురేష్ లు సోమవారం సందర్శించి పరిశీలించారు. ఈ శనివారం నిర్వహించిన సంత వద్ద విపరీతమైన రద్దీగా మారి రాకపోకలకు ఇబ్బంది ఏర్పడటతో "టేకులపల్లి సంత వద్ద రద్దీ..! నిలిచిన రాకపోకలు..!!" అనే కథనం "వార్త"లో రావడంతో అధికారులు స్పందించి పరిశీలించారు. సంత స్థలం కోదండ రామాలయం పక్కన ఉన్నా నిర్వాహకులు సరైన ఏర్పాట్లు చేయక పోవడంతో వ్యాపారాలు ఇల్లందు కొత్తగూడెం ప్రధాన రహదారికి ఆనుకొని దుకాణాలు పెట్టడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడుతుందని గుర్తించి వచ్చే వారం నుంచి ట్రాఫిక్ కు అంతరాయం జరగకుండా ఎలాంటి చర్యలు చేపట్టాలో నిర్ణయించారు. రహదారికి దూరంగా దుకాణాలను ఏర్పాటు చేస్తూ సంతకు వచ్చే వారి వాహనాలకు కూడా పార్కింగ్ సదుపాయం కలిపిస్తే ఇబ్బంది ఉండదని గుర్తించారు. దీనితో ఇల్లందు కొత్తగూడెం ప్రధాన రహదారిలో తిరిగే వాహనాలకు ఎలాంటి ఇబ్బంది ఉండదని ఎంపీడీఓ, ఎస్సై తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని వారు హెచ్చరించారు.

## పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి -ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



*దమ్మపేట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:*
త్వరలో 10వ తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, మండలానికి మంచి పేరు తీసుకు రావాలని అశ్వారవుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని గండుగులపల్లి పంచాయతీలో ఎమ్మెల్యే జారె పర్యటించారు. ఈక్రమంలో ముందుగా రెడ్యాలపాడు గ్రామంలో




ప్రభుత్వ పాఠశాలకు నూతనంగా నిర్మిస్తున్న ప్రహరీ గోడ పనులను జారె పరిశీలించారు. అనంతరం గండుగులపల్లి పాఠశాలలో టెన్త్ విద్యార్థులకు ఉదయం పూట అదనపు తరగతులు నిర్వహిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహార మెనూను ప్రారంభించింది. ఈక్రమంలో పాఠశాలలో అల్పాహార మెనూను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. మార్చి 21న వార్షిక పరీక్షలు జరుగుతున్న క్రమంలో చక్కగా చదువుకొని మంచి గ్రేడ్ పాయింట్‌లు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ కె లక్ష్మి, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెంటర్ లైటింగ్ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే జారె



*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:*
మండల కేంద్రం అశ్వారావుపేటలో జరుగుతున్న సెంటర్ లైటింగ్, డ్రైనేజీ పనులను స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సోమవారం పరిశీలించారు. పనులను పరిశీలించిన ఎమ్మెల్యే అధికారులకు, గుత్తేదారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మడకం వెంకటేశ్వర్లు కుమార్తె వివాహ వేడుకలో, తిరుమలశెట్టి



వెంకటేశ్వరరావు కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను జారె అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అదే విధంగా స్థానిక శ్రీశ్రీ ఫంక్షన్ హాల్‌లో తోకల సురేష్ కుమార్తె నూతన వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొన్న జారె చిన్నారిని అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## కరాటే లో నాగుపల్లి విద్యార్థునులు ప్రతిభ



*దమ్మపేట,ఏజెన్సీ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*
జాతీయస్థాయి కరాటే 2025 ఛాంపియన్ షిప్ పోటీలు వి ఎం బంజర్ లో నిర్వహించారు. ఈ పోటీలలో మండల పరిధిలోని నాగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థునులు పాల్గొన్నారు. కరాటే ఛాంపియన్ షిప్ లో పాల్గొన్న 21 మంది విద్యార్థునులు ప్రతిభ చూపి నాలుగు బంగారు, 7 వెండి, 10 రజిత పథకాలు సాధించారు. కరాటే ఛాంపియన్ షిప్ లో ప్రతిభ చూపిన విద్యార్థునులు మెడల్స్, సర్టిఫికెట్లు వ్యక్తిగతంగా అందుకున్నారు.కరాటే లో ప్రతిభ చూపిన విద్యార్థునులను, కరాటే మాస్టర్ కె. పవన్ కృష్ణను,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బజ్జూరి సరళ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకుల బృందం పాల్గొన్నారు.

## పేటలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా





*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:*
మండల కేంద్రం అశ్వారావుపేటలో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సోమవారం పర్యటించారు. ఈక్రమంలో ఎపి అటవీ అధికారి మడకం వెంకటేశ్వర్లు కుమార్తె వివాహం ఇటీవల జరుగగా వారి నివాసానికి వెళ్ళిన మెచ్చా నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. శ్రీశ్రీ ఫంక్షన్ హాల్‌లో జరుగుతున్న తోకల సురేష్ కుమార్తె వాసవి వస్త్రాలంకరణ వేడుకలో మెచ్చా పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం ప్రమాదానికి గురై ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న పాత్రికేయుడు నాగబాబు కుమారుడ్ని మెచ్చా పరామర్శించి కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆరోగ్యపరిస్థితిపై ఆరా తీశారు. అదే విధంగా మున్నా కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంకా ప్రసాద్, మోహన్ రెడ్డి, సత్యవరపు సంపూర్ణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చిలకలగండి అమ్మవారి ఆలయంలో 4న వేలం పాట

*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:*
మండల పరిధిలోని వినాయకపురం గ్రామ శివారులు వేంచేసి ఉన్న శ్రీ చిలకలగండి అమ్మవారి ఆలయంలో జరుగు జాతర మహోత్సవాల్లో దుకాణాల ఏర్పాటుకై ఈనెల 13న ఆలయ ప్రాంగణంలో వేలంపాట నిర్వహించడం జరుగుతుందని ఇఒ ఓ ప్రకటనలో తెలిపారు. చిలకలగండి ముత్యాలమ్మ తల్లి దేవాలయంలో జాతర మహోత్సవం అత్యంత వైభవంగా జరుగుతాయని ఈ నేపథ్యంలో జాతరలో ఏడు రోజుల పాటు కొబ్బరి కాయలు, పూజా సామగ్రి అమ్ముకొనుటకు, లడ్డూ పులిహోర అమ్ముకొనుటకు, ఐస్‌క్రీమ్ కూల్‌డ్రింక్స్ అమ్ముకొనుటకు గాను దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు అధికారుల సమక్షంలో వేలంపాట జరుగుతుందని తెలిపారు. ది.26.03.2025 నుండి 01.04.2025 వరకూ ఏడు రోజుల పాటు దుకాణాలు నిర్వహించుకునేందుకు ఈనెల 13 తేదీ గురువారం మద్యాహ్నం ఆలయ ప్రాంగణంలో వేలంపాట నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల వారు ముందుగా ధరావత్ సొమ్ము చెల్లించి వేలంపాట నిబంధనల మేరకు వేలంపాటలో పాల్గొనాలని పేర్కొన్నారు.

# పౌష్టిక ఆహారం తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యం



**కారేపల్లి ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

ప్రతినిత్యం మనం పౌష్టిక ఆహారం తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యవంతులంగా ఉంటామని ఏఎన్ఎం కళావతి అన్నారు. సింగరేణి మండలం మాదారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సోమవారం విహెచ్ఎస్ఎన్సి సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఏఎన్ఎం మాట్లాడుతూ సాధారణంగా బీపీ షుగర్ లాంటి వ్యాధులు మన ఆహారపు అలవాట్లతో పాటు మానసిక ప్రశాంతత లోపించిన కారణంగా సంభవిస్తాయన్నారు. వాటిని నియంత్రించే క్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించకపోతే శరీరంలో మిగతా అవయవాల మీద వాటి ప్రభావం చూపి అనారోగ్యానికి గురికావాల్సి వస్తుంది అన్నారు. మనం తీసుకునే ఆహారంలో ఆకుకూరలు పీచు పదార్థాలు అధికంగా ఉండే వాటిని తీసుకుంటే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించటంతోపాటు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే ఆరోగ్యం సంపూర్ణంగా ఉంటుందన్నారు. ప్రభుత్వం పల్లె దబాఖానాలకు 104రకాల మందులను సరఫరా చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్య సంరక్షణ కోసం జాగ్రత్తలు తీసుకుంటే రోగాలను నివారించవచ్చన్నారు. దగ్గు జలుబు వస్తుందన్న క్రమంలో రాత్రి సమయాల్లో పెరుగు తీసుకోకపోతే వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయన్నారు. ఆరోగ్య కార్యకర్తలు ఇంటికి తిరిగి తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పుష్ప అంగన్వాడీ టీచర్లు టి అనంతమ్మ జమీల బేగం మమత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్ధులకు నోట్‌బుక్స్, బ్యాగులు వితరణ



**వైరా,ఫిబ్రవరి10,ప్రభాతవార్త:**

వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు, సౌభాగ్యలక్ష్మి మనువడు ప్రణవ్‌సాయి మువ్వా మాధవి కృష్ణారావు దంపతుల కుమారుడు పుట్టినరోజు సందర్భంగా వైరా మండలం సోమవరం గ్రామంలో మండల ప్రజాపరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పిల్లలకు నోట్ పుస్తకాలు, బ్యాగులు, ఎరేజర్స్, స్కేల్స్, పెన్నులు అందించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మా మనువడు పుట్టినరోజున విద్యార్ధులకు చదువుకు సంబంధించిన సామాగ్రి అందజేయడం నాకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. మండలంలో అనేక పాఠశాలలకు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో మౌళిక సదుపాయాలు, బెంచీలు, యూనిఫామ్ డ్రస్సులు, పిల్లలకు కావాల్సిన ఆట వస్తువులు అందించామని తెలిపారు. వైరా లయన్స్‌క్లబ్ 18 సంవత్సరాలుగా అనేక మంది విద్యార్ధిని, విద్యార్ధులకు అండగా ఉంటూ వారి చదువులకు తోడ్పాటు అందించామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి మరికంటి రాంగోపాల్, మీల్స్ ఆన్‌వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, క్లబ్ సభ్యులు పులి కృష్ణార్జున్‌రావు, చెరుకూరి శ్రీనివాసరావు, కేతినేని రాంగోపాల్‌రావు, వై. బుచ్చిరామారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి. సత్యవతి, టీచర్లు డి. శ్రీదేవి, జాకీర్, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట కరాటే ఛాంపియన్‌షిప్‌లో వైరా విద్యార్ధుల ప్రతిభ



**వైరా,ఫిబ్రవరి10,ప్రభాతవార్త:**

ఆదివారం వరంగల్ జిల్లా నర్సంపేటలో జరిగిన జాతీయ, అంతర్జాతీయ స్థాయి కరాటే చాంపియన్‌షిప్‌లో వైరా కరాటే మాస్టర్ రఘు విద్యార్ధులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి గోల్డ్‌మెడల్ సిల్వర్ గోల్డ్‌మెడల్ సాధించారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ కరాటే అనేది ఒక యుద్ధ కళని, పూర్వకాలంలో ప్రజలు తమను తాము రక్షించుకోవడానికి చేసే సాధనాల్లో ఒకటని అన్నారు. కరాటేలో వైరా విద్యార్ధులు సాధించిన ప్రతిభను గురించి తెలుసుకున్న ఉన్నతాధికారులు విద్యార్ధుల తల్లిదండ్రులు కరాటే మాస్టర్ రఘును అభినందించారు.

## వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నేత్రదానం

**వైరా,ఫిబ్రవరి10,ప్రభాతవార్త:**

వైరా ని 5వ వార్డులో నివాసం ఉంటున్న కాటేపల్లి రామకృష్ణ భార్య సరస్వతి అనారోగ్యంతో సోమవారం ఉదయం మృతి చెందారు. ఆమె నేత్రాలను ఖమ్మం నేత్రనిధికి దానం చేసేందుకు కుటుంబ సభ్యులు వారి కుమారులు విజయ్, కిరణ్,కళ్యాణ్ వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ప్రోత్సాహంతో అంగీకరించారు. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఖమ్మం నేత్రనిధి వారు నేత్రాలను సేకరించారు. నేత్రదానంకు సహకరించినందుకు కుటుంబసభ్యులను పలువురు అభినందిం చారు. నేత్రాలను టెక్నీషియన్, అంబేద్కర్ సేకరించారు. కాటేపల్లి సరస్వతి మృతి చెందడం పట్ల పలువురు సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బొర్రా రాజశేఖర్, మిట్టపల్లి కిరణ్‌కుమార్, రంగా సింహాద్రి, వైరా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు, మాదినేని సునీత, చింతనిప్పు వెంకటయ్య, మాదినేని దుర్గాప్రసాద్, రంగా సత్యనారాయణ, వాసవి, కొత్తూరి రమణ తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. అనంతరం కాటేపల్లి రామకృష్ణను కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేశారు.



## సాగర్ జలాల సరఫరాలో వారబంధి సడలించి బిబిసి ఆయకట్టు పరిధిలో పంటలకు సాగునీరు అందించాలి



**వైరా,ఫిబ్రవరి10,ప్రభాతవార్త:**

సాగర్ జలాల సరఫరాలో వారబంది సడలించి బిబిసి పరిధిలో చివరి ఆయకట్టు పంటలకు సాగునీరు అందించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. ఆదివారం రాత్రి వైరా మండలం గొల్లెనపాడు గ్రామంలో జరిగిన రైతు సంఘం సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ బోనకల్ బ్రాంచి కెనాల్ వల్లాపురం,అ ష్ణగుర్తి మేజర్, మైనర్ల పరిధిలో చివరి భూములకు సాగునీరు అందక పంటలు దెబ్బతినే పరిస్థితి ఏర్పడిందని ఒకేసారి ఎండలు తీవ్రత పెరగడంతో సాగునీరు అవసరం ఉందని పెరిగిందని అన్నారు. వారబంధి వలన సాగర్ ఆయకట్టు పరిధిలో చివరి భూములకు సాగునీరు అందడం లేదని వారబంధి సడలించి ఆయకట్టు పరిధిలో చివరి భూములకు సాగునీరు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు, నాయకులు అమరనేని వెంకటేశ్వరరావు, నల్లమోతు వెంకటనారాయణ, గ్రామ అధ్యక్ష కార్యదర్శులు వెంపటి రాజా, ఆళ్ళ శ్రీనివాస్, చంద్ర ప్రసాద్, రాజేంద్రప్రసాద్, కంచర్ల శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, బల్లమంతుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## పాపన్న ఆశయాల కనుగుణంగా నడుచుకోవాలి



**కారేపల్లి ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల కనుగొనంగా నడుచుకోవాలని సింగరేణి మండల గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ అధ్యక్షులు పోలగాని శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రమైనకారేపల్లి బస్టాండ్ సెంటర్ లో సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటుచేసి మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కారేపల్లి గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ ఆధ్వర్యంలో గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సింగరేణి మండల గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ అధ్యక్షులు పోలగాని శ్రీనివాసరావు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న ఎంతకాలం పరిపాలన చేశాడనే అంశం కన్నా, ఒక సాధారణ వ్యక్తికి ఇంత ఎలా సాధ్యమైందనేది అన్నారు.దాదాపు మూడు దశాబ్దాల పాటు కాలానికి ఎదురీది దక్కన్ నేలమీద తనదైన చెరగని ముద్రవేసిన రాజు. ఫూలే, పెరియార్, అంబేద్కర్ స్ఫూర్తి నేడు తక్షణ అవసరం అని మాట్లాడుకుంటున్నాం అన్నారు. అయితే దాదాపు శతాబ్దాల కిందనే దీనిని గ్రహించిన పాపన్న స్ఫూర్తిదాయక పోరాటం ముందు తరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. కులం, మతం, వర్గం, జాతి, అనే సమాజ విచ్ఛిన్నకర అంశాలను పక్కనపెట్టి బహుజన రాజ్యాధికారం కోసం పోరాడాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు.దామాషా ప్రకారం విద్య, ఉద్యోగం, ఆకలి, అంటరానితనం దోపిడీ లేని సమాజం కోసం నడుం బిగించడమే సర్దార్ సర్వాయి పాపన్నకు మనం ఇచ్చే నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు తాళ్లూరు చంద్రయ్య డొంకెన రవీందర్ సీమలదారి సత్యనారాయణ పాసిని నాగేశ్వరరావు ఆరేళ్ల రవి గడ్డమీద రామారావు తోడేటి రమేష్ బోర్ల వెంకన్న గాద సుబ్బయ్య కాస్త గాని రామారావు సూరి మెడికల్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు

## కారేపల్లి లో తంబూరి జన్మదిన వేడుకలు

**కారేపల్లి. ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**



పార్టీ కార్యకర్తల కష్ట సుఖాలలో మమేకమై పార్టీ కార్యకర్తలకు నేనున్నాను అని భరోసా కల్పిస్తు న్నరాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మేనల్లుడు మంత్రి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి తంబురి దయాకర్ రెడ్డి మరిన్ని జన్మ దిన వేడుకలు జరుపుకోవాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు అన్నారు . కారేపల్లిలో దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం కేక్ కట్ చేసి ఘనంగ నిర్వహించారు . ఇమ్మడి తిరుపతి రావు మాట్లాడుతూ..కార్యకర్తల కష్ట సుఖాల్లో పాలుపంచుకునీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చిన నేనున్న అంటూ అను నిత్యం అందుబాటులో ఉంటూ గొప్ప మనసున్న దయాకర్ రెడ్డి కి ఉందన్నారు. పలు సమస్యల పరిష్కారం కోసం మంత్రి క్యాంపు కార్యాలయానికి వచ్చిన కార్యకర్తలను వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించే క్రమంలో చేస్తున్న కృషిని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల్లో కార్యకర్తలు కార్యక్రమాలకు ఆహ్వానించిన ఆ గ్రామానికి వచ్చి నేనున్నానంటూ కుటుంబాలకు అండగా నిలుస్తున్న వ్యక్తి అని అన్నారు. ఈ.కార్యక్రమంలో మల్లెల నాగేశ్వ రరావు తోగర శ్రీను డిగల ఉపేందర్. సురేందర్ మనియార్. గుగులోతు భీముడు. ఎండి యాకుబ్. శేరు (మాజిద్ పాషా)ఆదర్ల రామారావు .బోళ్ల రమేష్ .గణేష్ సాగర్ బింద రమేష్ సౌండ్ వెంకటేశ్వర్లు నరేన్ పప్పుల నిర్మల మదన మల్లేష్ ఆరెళ్ళ రవి చక్రం నల్లపాడుశీను పవన్ అచ్చు భాన్సి పాల్గొన్నారు

## పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



*తల్లాడ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయడం అభినందనీయం అని జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ కొనియాడారు. సోమవారం మండల పరిధిలోని నూతనకల్ జిల్లా పరిషత్ పాఠశాలలో చదివే విద్యార్థులకు యువజన కాంగ్రెస్ నాయకులు అడపా అనిల్ చౌదరి పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయగా దయానంద్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నాయకులు ఓ వైపు రాజకీయాలు చేస్తూ మరో వైపు సేవా కార్యక్రమాలు చేస్తూ మన్ననలు పొందాలని ఈ సందర్భంగా అడపా అనిల్ కృషిని అభినందించారు. ఉపాధ్యాయులు కూడా విద్యా వ్యవస్థపై నమ్మకం కలిగేలా బోధన చేయాలని ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువ మంది పేద విద్యార్థులే చదువుకుంటున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాపా సుధాకర్, తూము వీరభద్రరావు, దగ్గుల రఘుపతిరెడ్డి, దుండేటి వీరారెడ్డి, రాయల రాము, పొట్టేటి జనార్ధన్‌రెడ్డి, తుమ్మలపల్లి రమేష్, గణేశుల రవి, గోగుల వెంకటేశ్వరరావు, బండి బాలశౌరి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ప్రతిభ పాటవ పరీక్షకు అర్హత పొందిన పినపాక విద్యార్థి



*తల్లాడ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*

తల్లాడ మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పినపాకకు చెందిన విద్యార్థి షేక్ ఆసిఫ్ ఖమ్మం పాత డిఈఓ కార్యాలయంలోని సైన్స్ మ్యూజియంలో జరిగిన జిల్లా స్థాయి భౌతిక శాస్త్ర ప్రతిభ పాటవ పరీక్షలో జిల్లా స్థాయిలో రెండవ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి ప్రతిభ పాటవ పరీక్షకు అర్హత సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం నరసింహారావు, శీలం శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు ఆసిఫ్‌ను అభినందించారు.

## కళ్యాణి ఫైర్ వర్క్స్ షాప్ ప్రారంభం



*తల్లాడ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*

తల్లాడ మండల పరిధిలోని అంబేద్కర్ నగర్ సమీపంలో ప్రధాన రహదారి పక్కన నూతనంగా వేములపల్లి నరసింహారావు, సుజాత దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కళ్యాణి ఫైర్ వర్క్స్ నూతన షాప్‌ను వైరా ఫైర్ స్టేషన్ ఆఫీసర్ అమరనేని శ్రీనివాసరావు, వేములపల్లి శ్రీ సాయి మణికంఠల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నంబూరి మోహన్‌రావు, వేమిశెట్టి నాగన్న, వేమిశెట్టి వెంకటేశ్వరరావు, కృష్ణారావు, చిన్నస్వామి, వెంకటయ్య, దారా శ్రీను, గుంటుపల్లి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## మట్టా దయానంద్ పరామర్శలు, నివాళులు



*కల్లూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*

కల్లూరు మేజర్ గ్రామ పంచాయితీకి చెందిన జీనుగు సీతారాములు ఇటీవల మృతిచెందగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ సోమవారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా సీతారాములు చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. అలాగే అదే గ్రామానికి చెందిన మొండ్రు కుటుంబరావు మృతిచెందగా వారి పార్థీవదేహాన్ని సందర్శించి, నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మట్టా దయానంద్ పరామర్శ



*కల్లూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*

కల్లూరు మండలం, చంద్రుపట్ల గ్రామానికి చెందిన నెల్లూరి సత్యం, మణెమ్మ లకు ఇటీవల గుండె ఆపరేషన్‌గా జరగగా వారిని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ సోమవారం వారి నివాసంలో కలుసుకుని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## వధూవరులను ఆశీర్వదించిన మువ్వా



*కల్లూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*

కల్లూరు మండలం, పెద్దకోరుకొండి గ్రామానికి చెందిన దేవవరపు సత్యనారాయణ, నాగశిరోమణి దంపతుల కుమారుడి రిసెప్షన్ వేడుకకు టిజిఐడిసి చైర్మన్ మువ్వా విజయబాబు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తాళ్ళ రమేష్, యాస వెంకటేశ్వరరావు, గ్రామ పెద్దలు, పొంగులేటి, మువ్వా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సండ్ర



*తల్లాడ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*

తల్లాడ పట్టణంలో దగ్గుల భద్రారెడ్డి, ఝాన్సీ దంపతుల కుమార్తె మౌనిక, మోహన్ కృష్ణారెడ్డి నూతన వధూవరులను సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, డి. వెంకటలాల్, బద్దం కోటిరరెడ్డి, దగ్గుల శ్రీనివాసరెడ్డి, మువ్వా మురళి, కేతినేని చలపతిరావు, వజ్రాల రామిరెడ్డి, దగ్గుల రాజశేఖర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, సంగసాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## పులి గుండాల ప్రాజెక్ట్‌ను సందర్శించిన ఏన్కూరు గురుకుల పాఠశాల విద్యార్థులు



*పెనుబల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*

వానదర్శిని కార్యక్రమంలో భాగంగా పీఎం శ్రీ స్కూల్‌గా ఎన్నుకోబడిన ఏన్కూరు గురుకుల పాఠశాల విద్యార్థులు సుమారు 600 మంది సోమవారం పులిగుండాల ప్రాజెక్ట్ అటవీ ప్రాంతాన్ని సందర్శించి, అటవీ ప్రాంతంలో ట్రెక్కింగ్, నేచర్ ట్రయిల్‌ను నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు చెట్ల గురించి, సకల జంతువులు, జీవరాశుల గురించి పద్మశ్రీ వానజీవి రామయ్య విద్యార్థులకు అవగాహన కల్పించారు. అన్నం శ్రీనివాస్ విద్యార్థులకు విలువలు, సేవా, చదవు పట్ల మక్కువ పెంచుకోవడంలో ప్రోత్సాహన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ జి.ఉమ, డివైఆర్ఓ సురేష్ కుమార్, డివైఆర్ఓ రాంసింగ్, ఎఫ్ఎస్ఓ కాలు, ఎఫ్‌బిఓలు లావణ్య, నాగరాజు, సమత, ప్రసాద లింగం, డి.శ్రీను, అజామాలి, మస్తాన్ బేస్ క్యాంప్ సుమన్, జూనీ, రాములు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం



*పెనుబల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*

మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముత్తగూడెం, కుప్పెనకుంట్ల విద్యార్థులకు రక్షిత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండర్ కోట జాన్ ఆధ్వర్యంలో9, 10 వ తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై మోటివేషనల్ స్పీకర్స్ కోట కిషోర్‌బాబు,పంజి జైపాల్ విద్యార్థులకు పదవ తరగతి తరువాత వివిధ కోర్సులు, విద్యావకాశాలు, పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు అవలంబించాల్సిన పద్ధతులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల గొప్పతనం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం మోహన్‌రావు మాట్లాడుతూ పదవ తరగతి తరువాత ఏమిటి అనే సందేహంతో ఉన్న ప్రతి విద్యార్థికి ఒక దిశా నిర్దేశం చేసేలా విద్యార్థులకు కోర్సుల గురించి తెలియజేయడం ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహించిన రక్షిత్ ఫౌండేషన్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ కోట జాన్, ఫౌండేషన్ సభ్యులు కెకె. రావు, రవికుమార్, ప్రశాంత్ కుమార్, మల్లిక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి ఇంట్లోకి దూసుకెళ్లిన ట్రాక్టర్

*టేకులపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:*

అర్ధరాత్రి వేళ ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ఓ ట్రాక్టర్ బొమ్మనపల్లి వద్ద అదుపుతప్పి ఓ ఇంట్లోకి దూసెకెళ్లింది. కొత్తతండా (జీ) గ్రామానికి చెందిన బానోత్ భీమాలాల్ మద్యం మత్తులో ట్రాక్టర్తో నడుపుతూ భూక్యా కల్యాణ్ ఇంట్లోకి దూసుకెళ్లాడు.తడికలు అడ్డురావడంతో అది ఆగిపోయిం ది. దీంతో ఇంట్లో నిద్రిస్తున్న తల్లీ కొడుకులు ప్రమాదం నుంచి బయటపడ్డారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని.. నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ట్రాక్టర్ను సీజ్ చేసి స్టేషన్కు తరలించారు.

## విద్యుత్ ఉద్యోగులపై పని ఒత్తిడి తగ్గించాలి... కొత్త రిక్రూట్‌మెంట్ చేపట్టాలి...





<u>కామేపల్లి. ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :</u>

విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులపై పనిభారం ఎక్కువగా ఉందని నూతన రిక్రూట్‌మెంట్ చేపట్టి పని ఒత్తిడిని తగ్గించాలని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంఘం 3271 ఐఎన్టీయుసీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మందపాటి సత్యనారాయణరెడ్డి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. కామేపల్లి మండలం కొత్త లింగాల విద్యుత్ సబ్ స్టేషన్ ముందు సోమవారం యూనియన్ జజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ధనలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఆ సంఘం ఖమ్మం డివిజన్ జనరల్ బాడీ సమావేశంలో సత్యనారాయనరెడ్డి మాట్లాడుతూ... విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ఆర్టిజన్లకు ఏపీఎస్ఈబి రూల్స్ కల్పించాలని కోరారు. అనంతరం అన్ మ్యాండ్ వర్కర్స్‌ను ఆర్టిజన్లుగా గుర్తించాలని సబ్ స్టేషన్‌లో ఆపరేటర్లను నియమించాలని సూచించారు. ఈ సందర్భంగా అతిథిగా పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ...రాష్ట్రంలో విద్యుత్ ఉద్యోగులతో పాటు ఉద్యోగులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం కొత్త లింగాల సబ్ డివిజన్ అధ్యక్షులుగా బోడ మంగ్యాజీ, ప్రధాన కార్యదర్శిగా చంద్రశేఖర్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి సీతారాం గోపాల్, జిల్లా కోశాధికారి ఆర్ సత్యనారాయణ, ఖమ్మం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఆర్ నాగేంద్ర కుమార్, వి యుగేందర్, రూరల్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్‌కె దావూద్, జి రామారావు, అన్ మ్యాండ్ జిల్లా అధ్యక్షులు ఎన్ వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్యలో కామేపల్లి భక్త బృందంచే రామనామ సప్తహం



<u>కామేపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :</u>

మండల కేంద్రమైన కామేపల్లికి చెందిన ఆవధూతేంద్ర భక్త మండలి ఆధ్వరనయంలో ఉత్తరప్రదేశ్‌లోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన అయోధ్య రామ మందిరంలో 7రోజుల పాటు హరే రామ నామ సంకీర్తన సప్తహం నిర్వహించేందుకు అవకాశం లభించింది. సప్త మోక్ష పురునిలో భాగంగా అయోధ్యలో భక్త మండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ నేతృత్వంలో సుమారు 100మంది పైగా భక్తులు దేశంలో ప్రముఖ దేవాలయం అయిన అయోధ్యలో 7రోజుల పాటు హరే రామ నామ సంకీర్తన, రామాయణ ప్రవచనం, హనుమాన్ చాలీసా పారాయణంతో



పాటు అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించేందుకు సంకల్పించారు. దీంతో అయోధ్యకు చేరుకున్న భక్త బృందం అత్యంత వైభవంగా భగవాన్ నామ సంకీర్తన సప్తహాన్ని ప్రారంభించి నిర్వహిస్తున్నారు. తమకు అయోధ్య రామ దర్శన భాగ్యంతో పాటు రామనామ సంకీర్తన చేసేందుకు అవకాశం కల్పించిన మందిర కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ, కేశగాని నాగయ్య, బండి శ్రీనివాస్, రఘుకుమార్, వనం సూర్యప్రకాశ్, సాయికుమార్, జక్కుల మనోజ్, మేకల నాగేష్, తిరుపతయ్య, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్‌ను సన్మానించిన ఫోటో,వీడియో గ్రాఫర్స్ నేతలు



<u>నేలకొండపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:</u>

ఖమ్మం జిల్లా ఫోటో,వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మారగాని వెంకట్‌ను సోమవారం ఖమ్మం నందు నేలకొండపల్లి మండల ఫోటో,వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గొలుసు ఆంజనేయులు, కోశాధికారి వల్లాల ఉపేందర్, సభ్యులు చిర్ర సుబ్బారావు, బోయిన ఉపేందర్‌లు కల్సి శాలువా కప్పి బొకేను అందచేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల ఫోటో,వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాల కోసం ఆసుపత్రి ముందు ధర్నా

<u>నేలకొండపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:</u>




తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో పని చేస్తున్న పేషంట్ కేర్, సెక్యూరిటీ, స్వీపర్, సూపర్‌వైజర్‌లకు మూడు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలిని డిమండ్ చేస్తూ ఏఐటియుసి ఆధ్వర్యంలో సోమవారం నేలకొండపల్లి లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ముందు పేషంట్‌కేర్, సెక్యూరిటీ, స్వీపర్, సూపర్‌వైజర్‌లు నినాధాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు గాదె లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి తోట ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతి నెల 1వ తేదీన ఉద్యోగుల జీతాలు చెల్లిస్తున్నామని ముఖ్యమంత్రి మొదలు మంత్రులు అందరూ అనునిత్యం చెబుతున్నా క్రింద స్థాయిలో పని చేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు మాత్రం నెలలు తరబడి పెండింగ్‌లో ఉంచారని వారు చెప్పారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని లేని పక్షంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆంధోళన నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల నాయకులు మాధవి, వెంకన్న, కాంట్రాక్ట్ ఉద్యోగులు సైదా కమలమ్మ, సుజాత, అనిత, వీరకుమారి తదితరులు పాల్గొన్నారు.

## తుంబూరు జన్మదిన వేడుకలు



<u>కామేపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :</u>

రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇన్‌చార్జీ, పొంగులేటి మేనల్లుడు తుంబూరు దయాకర్‌రెడ్డి జన్మదిన వేడుకలు పండితాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతేనత మహమ్మద్ సోమవారం భారీ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ... పొంగులేటి శ్రీనన్న రాష్ట్ర మంత్రి కావడంతో దయాకం రెడ్డి క్యాంప్ ఆఫీసులో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పొంగులేటి అభిమానులకు ఎల్లవేళలా అండగా ఉంటూ కార్యకర్తలను కాపాడుతూ, ఏ కష్టం వచ్చినా వెంటనే స్పందించి తగు విధంగా సహాయం చేస్తున్న వ్యక్తి తనను వ్యక్తిగతంగా ప్రత్యేకంగా ఒక సోదరుని లాగా భావించి పార్టీకి వెన్నుదన్నుగా ఉంటున్న మంచి మనసు గల దయాకర్‌రెడ్డి నిండు నూరేళ్ళు చల్లగా, ఆరోగ్యంగా ఉండాలని భగవంతుని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బానోతు నర్సింహానాయక్, మేకల మల్లిఖార్జున్, మేకపోతుల మహేష్, శీలం పుల్లయ్య, మేకల మహేష్, పాటిబండ్ల ప్రసాద్, భూక్యా నాగేంద్రబాబు, దొడ్డ వెంకన్న, బండి లక్ష్మీనర్సు, బాదావత్ నాగరాజు, బండి ఉపేందర్, రాయల నాగశంకర్, పగిడిపల్లి రాములు, చల్ల మల్లయ్య, మామిళ్ళ చిన్ననర్సయ్య, గుగులోతు రవి, పలన్లపు ప్రసాద్ పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంకండి



<u>నేలకొండపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:</u>

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు బిజేపి శ్రేణులు సిద్ధం కావాలని నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపునిచ్చారు. సోమవారం రాజారామ్‌పేట గ్రామం నందు బిజేపి బూత్ అధ్యక్షుడు బోళ్ళ వెంకటేశ్వర్లు అధ్యక్షతన బిజేపి నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మండలం లోని అన్ని ఎంపిటిసి, సర్పంచ్, వార్డు మెంబర్‌ల స్థానాలకు బిజేపి శ్రేణులు పోటీకి సిద్ధంగా ఉండాలని ఆయన చెప్పారు. బిజేపి పార్టీ పటిష్టత కోసం నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేయాలని ఆయన చెప్పారు. కేంద్ర బిజేపి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల బిజేపి నాయకులు సూరేపల్లి జ్ఞానరత్నం, సయ్యద్ మొహినుద్దీన్, కొండా హర్ష, కంటు లక్ష్మీనారాయణ, గ్రామ నాయకులు బోళ్ళ వెంకటేశ్వర్లు, గణపారపు గోపి, కంటు గోపి, కంటు వీరస్వామి, బోళ్ళ రవి, బండ్ల చరణ్, సంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దయాకర్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు



<u>నేలకొండపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:</u>

రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తుంబూరి దయాకర్‌రెడ్డి జన్మదినోత్సవంను పురస్కరించుకుని సోమవారం నేలకొండపల్లి నందు కాంగ్రేస్ మైనార్టీసెల్ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. బర్తడే కేక్‌ను ఆపార్టీ నాయకులు కట్ చేసి అందరికి పంచారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రేస్ నాయకులు వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, బొడ్డు బొందయ్య, లక్కం ఏడుకొండలు, మామిడి వెంకన్న, జెర్రిపోతుల అంజని, బోయిన వేణు, శ్రీనివాసరావు, ఎస్‌కే.సుభాన్‌మియా, సోందు, రసూల్, అక్బర్, మహబూబ్‌అలీ, షాకీర్, సత్తార్, ఖాజా, ఇమ్రాన్, హుస్సేన్, రఫీ, పటాన్‌పాషా, మూసా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీలక్ష్మీతిరుపతమ్మతల్లి ఇరుముడి వేడుకలు

<u>నేలకొండపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:</u>

కొత్తకొత్తూరు గ్రామం లోని శ్రీప్రసన్నాంజనేయస్వామి దేవాలయం నందు సోమవారం శ్రీలక్ష్మీతిరుపతమ్మతల్లి అమ్మవారి ఇరుముడి కార్యక్రమం గురుస్వామి పులిపాటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, కొత్తకొత్తూరు గ్రామ మాజీ సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, మండల కాంగ్రేస్ నాయకులు చెరువు స్వర్ణ, గ్రామ పెద్దలు రావెళ్ళ కరోటేశ్వరరావు, నర్సింహరావు, ఉపేందర్‌రెడ్డి, సైదులు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ పార్క్ ను ఆకర్షణీయమైన పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌మార్చి 15 నాటికి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలి**

**వెలుగుమట్ల అర్బన్ పార్క్‌లో సెల్ఫీ పాయింట్ లు ఏర్పాటు చేయాలి**

**వెలుగుమట్ల అర్బన్ పార్క్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం, ఫిబ్రవరి 10, ప్రభాత వార్త

ప్రజలకు ఖమ్మం నగరంలోని వెలుగుమట్ల





అర్బన్ పార్క్ ను ఆకర్షణీయమైన పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ తో కలిసి, వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను సందర్శించారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ దగ్గర మెయిన్ రోడ్ నుంచి పార్క్ వరకు జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. మెయిన్ రోడ్డు వద్ద వెలుగు మట్ల అర్బన్ పార్క్ గురించి తెలిసే విధంగా ఆర్చి ఆకర్షణీయంగా ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్డు నిర్మాణ పనులు రెండు వైపుల నుంచి జరగాలని, మార్చి 15 నాటికి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ గురించి తెలిసేలా సమాచార బోర్డులను సమీకృత కలెక్టరేట్ బస్ స్టాప్ వద్ద ఏర్పాటు చేయాలని, అక్కడి నుంచి వెలుగుమట్ల అర్బన్ పార్కు వచ్చేందుకు వీలుగా వాహనాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపడతామని అన్నారు. అర్బన్ పార్కుకు ప్రత్యేకంగా బస్సు సర్వీస్ నడిపేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. హైదరాబాదులోని ప్రగతి రిసార్ట్ ను ట్రెడిషనల్ ప్లాంట్స్ తో ఆకర్షణీయంగా తయారు చేశారని, అదే రీతిలో వెలుగుమట్ల అర్బన్ పార్కును ఆకర్షణీయంగా రూపొందించేందుకు చర్యలు చేపట్టాలని , ఒకసారి ప్రగతి రిసార్ట్ కు వెళ్లి పరిశీలించి రావాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ లో వీలైనంత అధికంగా బెస్ట్ వ్యూస్ కనిపించేలా సెల్ఫీ పాయింట్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. పర్యాటకులు ఇక్కడ ఫోటోలు తీసుకుని సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయడం వల్ల మన పార్క్ కు మంచి గుర్తింపు రావాలని అన్నారు. పార్క్ లో సైక్లింగ్ ట్రాక్ ఏర్పాటు ప్రణాళిక తయారు చేయాలని, అవసరమైన సైకిల్స్ అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. పార్క్ కు ప్రజలు వచ్చి వన భోజనాలు చేసే విధంగా ఏర్పాటు ఉండాలని అన్నారు. పార్క్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. వ్యూ పాయింట్ దగ్గర చేపడుతున్న నిర్మాణాలు పరిశీలించి, సూచనలు చేశారు. క్యాంటీన్ పూర్తి ప్లాస్టిక్ రహితంగా వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. దశల వారిగా అర్బన్ పార్క్ పూర్తి స్థాయిలో అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. వెలుగుమట్ల చుట్టూతా ఫెన్సింగ్ ఏర్పాటు పూర్తిచేయాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్, అటవీ బీట్ అధికారులకు యూనిఫామ్, షూస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, ఖమ్మం ఫారెస్ట్ రేంజ్ అధికారి జి. నాగేశ్వరరావు, పబ్లిక్ హెల్త్ ఏఈ అనిత, అటవీ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంప్లెక్స్ స్థాయి బాలమేళాపై సమీక్ష

**-ఉపాధ్యాయులకు పలు సూచనలు చేసిన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ సూచనల మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలతో దుమ్ము గూడెం మండలం లోని నర్సాపురం కాంప్లెక్స్ పరిధిలో ఉన్న అన్ని పాఠశాలల్లో బాలమేళా 2025 కార్యక్రమాన్ని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. కాంప్లెక్స్ పరిధిలో 24 ప్రభుత్వ పాఠశాలల్లో ఈ బాలమేళా జరిగింది. అక్కడ ఎంపిక చేసిన విద్యార్థులకు కాంప్లెక్స్‌లో ఈ నెల 13వ తేదీన జరిగే కాంప్లెక్స్ స్థాయి బాలమేళాపై ఉపాధ్యాయులతో సోమవారం సమీక్షా సమావేశాన్ని బెక్కంటి శ్రీనివాసరావు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులతో పలు సూచనలు చేశారు. కాంప్లెక్స్ స్థాయి బాలమేళాలో పాల్గొనే సమయంలో బాలమేళా బ్యానర్ తీసుకురావాలని, పాఠశాలకు ఇవ్వబడిన ట్యాబ్‌లు చార్జింగ్‌తో తీసుకురావాలని, తన విద్యార్థి విధిగా ప్లేట్, వాటర్ బాటిల్స్ తీసుకురావాలని, క్రమశిక్షణతో విద్యార్థులు క్రమశిక్షణతో పాల్గొనే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని బాలమేళాకు ఆదర్శ కమిటీ చైర్మన్‌ను ఆహ్వానించాలని, విద్యార్థులను తీసుకువచ్చే సమయంలో ఉపాధ్యాయులు అన్ని జాగ్రత్తలు పాటించాలని, బాలమేళాకు పాల్గొనే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించబడుతుందని ప్రతి తరగతి నుంచి సబ్జెక్టుకు గరిష్టంగా ముగ్గురు విద్యార్థులు పాల్గొనాలని, ఒక సబ్జెక్టులో పాల్గొనే విద్యార్థి మరొక సబ్జెక్ట్‌లో పాల్గొనే అవకాశం లేదని, ఎఫ్ఎల్ఎన్ విధానంలో తరగతి పాఠ్యాంశాల ఆధారంగా మాత్రమే పోటీలు నిర్వహిస్తామని, ఎట్టి పరిస్థితుల్లో టీఎల్ఎం వెంట తీసుకురావద్దని ఉపాధ్యాయులకు ఆయన సూచించారు.

# ఆదివాసీ సంస్కృతి ఉట్టిపడేలా కళాకృతుల చిత్రాలను చిత్రీకరించాలి

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త :

ఆదివాసి గిరిజన తెగల సంస్కృతితో పాటు వారి జీవన విధానంకు సంబంధించిన కళాకృతుల చిత్రాలను అందంగా గోడలపై చిత్రీకరించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియంను ఆయన సందర్శించి మ్యూజియం లోపల ముఖద్వారం వద్ద గిరిజన కల్చర్ కు సంబంధించిన పెయింటింగ్ చిత్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పెయింటింగ్ చిత్రాలను చిత్రీకరించే క్రాఫ్ట్ టీచర్లకు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మ్యూజియం సందర్శనకు వచ్చే పర్యాటకులకు మ్యూజియం లోపలికి ప్రవేశించక ముందే గిరిజన కల్చర్కు సంబంధించిన కళాఖండాలు ఆకర్షించే విధంగా ఉండాలని ఆ విధంగా పెయింటింగ్ రూపంలో వారి జీవన విధానాలు, గిరిజన మహిళల దుస్తుల అలంకరణ, కట్టు, బొట్టు, గిరిజన రైతుల పంటల సాగు మరియు వారి కులవృత్తి, పూజా విధానం, అన్ని తెగల గిరిజనుల పండుగలు వారి ఇల వేల్పుల దేవత మూర్తుల చిత్రాలు ఆకట్టుకునేలా చిత్రీకరించాలని అన్నారు. చిన్నపిల్లలు ఆడుకునే బాక్స్ క్రికెట్ గ్రౌండ్ విశాలంగా 20 రోజులలో పూర్తిస్థాయిలో నిర్మాణం కావాలని పనులు త్వరితగతిన ప్రారంభించాలని స్పోర్ట్స్ అధికారి గోపాల రావుకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి, క్రాఫ్ట్ టీచర్లు బేబీ సునంద, సరస్వతి, రాంబాబు, మూర్తి, చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.



# మార్కెట్‌ను పోటెత్తిన ఎర్ర బంగారం

**లక్ష బస్తాలు రావడంతో మార్కెట్ కళకళ**

**క్వింటా రూ .14000 దాటని ధర**

**రైతుల కళ్ళలో గూడు కట్టుకున్న నిరాశ**

**ఎన్ని ధర్నాలు చేసిన పెరగని ధరలు**

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి

ఎండుమిర్చి ఖమ్మం మార్కెట్ ను ముంచెత్తింది... రెండు రోజుల విరామం తర్వాత సోమవారం మార్కెట్ ప్రారంభం కావడంతో కుప్పలు తెప్పలుగా మిర్చి మార్కెట్ కు చేరింది... లక్ష బస్తాలు మిర్చి మార్కెట్ కు రావడంతో మార్కెట్ కళకళలాడింది.... ధరలు పెరగాలంటూ అనేక ధర్నాలు చేసిన క్వింటా మిర్చి ధర 14000 దాటలేదు... ధరలు గిట్టుబాటు కాకపోవడంతో రైతుల కళ్ళలో నిరాశ గూడు కట్టుకుంది... మిర్చి విదేశాలకు ఎగుమతులు లేకపోవడంతో ధరలు పెరిగే అవకాశం లేదని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి... ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో సోమవారం ఎండుమిర్చి పెద్ద ఎత్తున వచ్చి చేరింది. శని ఆదివారం రెండు రోజులు సెలవు కావడంతో సోమవారం మార్కెట్ ప్రారంభమైంది. ఇదిలా ఉంటే మిర్చి పంట కూడా దాదాపు చివరి దశకు రావడంతో పెద్ద ఎత్తున మిర్చి రైతులు మార్కెట్కు మిర్చిని తరలించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు మహబూబాబాద్ ఇటు ఆంధ్ర నుంచి కూడా మిర్చి రైతులు ఖమ్మం మార్కెట్ కు మిర్చిని తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. దాదాపు లక్ష బస్తాలు మిర్చి మార్కెట్ కు వచ్చినట్లు మార్కెట్ కార్యదర్శి తెలిపారు. ఇదిలా ఉంటే మిర్చి ధరలు కనీస స్థాయి కంటే పడిపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లాభాలు



లేకపోయినా కనీసం తాము పెట్టిన పెట్టుబడులు కూడా రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఐటీవల కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో రైతు సంఘం నాయకులు రైతులు మిర్చి ధర పెంచాలని, ధరలు పతనం కాకుండా వ్యాపారుల సిండికేట్ వ్యవహారాలపై దృష్టి సారించాలని ఆందోళనలు చేసిన విషయం తెలిసిందే. అదేవిధంగా బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కూడా రైతులు మిర్చి ధర పెంచాలని కోరుతూ మార్కెట్లో ధరలు పడిపోకుండా చర్యలు తీసుకోవాలని ఆందోళన చేయడంతో పాటు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాత మధుసూదన్ రావు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్కు వినతిపత్రం ఇచ్చిన విషయం కూడా తెలిసిందే. అయితే ఎన్ని ఆందోళనలు చేసిన మిర్చి మార్కెట్ డిమాండ్ తక్కువ ఉండటంతో ధరలు పెరగకపోగా నానాటికి తగ్గిపోతున్నాయి. మొన్నటి వరకు క్వింటా మిర్చి 14500, ఆ తరువాత 14300, ఇలా ధరలు ఉండగా సోమవారం మాత్రం లక్ష బస్తాల మిర్చితో మార్కెట్ ప్రాంతం అంతా కళకళలాడగా క్వింటా మిర్చి ధర మాత్రం 14 వేలకు మించలేదు. ఒకవక్క కుప్పలు తెప్పలుగా వచ్చిన మిర్చితో మార్కెట్ కళకళలాడుతుండగా మరోపక్క తమకు కనీస పెట్టుబడులు కూడా వచ్చే స్థాయిలో ధరలు లేవని రైతులు తీవ్ర ఆవేదనలో ఉన్నారు. ప్రధానంగా మన మిర్చి ధరలు పెరగాలంటే విదేశీ ఎగుమతులు జరగాలని, అది కూడా చైనా దేశం మాత్రమే మన మిర్చిని కొంటుందని అధికారులు అంటున్నారు. అయితే గత రెండు సంవత్సరాలుగా చైనా వద్ద మిర్చి నిల్వలు పెద్ద ఎత్తున ఉన్నాయని అందుకనే ఈ సంవత్సరం మిర్చి ఎగుమతి పూర్తిగా ఆగిపోవడంతో ధరలు పెరిగే అవకాశం లేకుండా పోయిందని మార్కెట్ శాఖకు చెందిన అధికారులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉంటే రైతు సంఘాలు ఉన్నంతలోనైనా ధరలు స్థిరంగా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. మిర్చి వ్యాపారులంతా మార్కెట్లో సిండికేట్ గా మారి తాము నిర్ణయించుకున్న ధరకే రైతుల నుంచి కొనుగోలు చేయడం ద్వారా ధరలు పెరగకుండా చేస్తున్నారని రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి. మొత్తం మీద ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో ఎర్ర బంగారం గుట్టలు గుట్టలుగా వచ్చి చేరగా, రైతుల్లో మాత్రం ఎటువంటి ఆనందం కనిపించకపోవడం ధరల క్షీణతను తెలియజేస్తుందని చెప్పవచ్చు.

## టి యు సి ఐ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త:

టి యు సి ఐ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని సంఘం ఏరియా బ్రాంచ్ కార్యదర్శి లు మల్లెల వెంకటేశ్వర్లు కొత్తపల్లి రఘు కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రథమ మహాసభ ఈనెల 16న కొత్తగూడెంలోని ఉర్దూగర్, ఫంక్షన్ హాల్లో జరుగుతుందన్నారు. ఈమహాసభను జయప్రదం చేయాలని కోరుతూ ఈరోజు ఇల్లందు, సింగరేణి సీఎస్పీ రైల్వే ట్రాక్, రైల్వే కాంట్రాక్టు కార్మికుల మస్టర్ అడ్డవద్దా పిఎస్ సిడబ్ల్యూయు బ్రాంచ్ కార్యదర్శి కొత్తపల్లి రఘు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. రైల్వే కాంట్రాక్టు కార్మికులు గత మూడు దశాబ్దాలుగా రైల్వే ట్రాక్ లో బతుకులు బుగ్గి చేసుకొని, ఎండలో వానలో చలిలో ఎండుతూ వణుకుతూ తడుస్తూ సింగరేణి వాగిన్ల ద్వారా కోల్ ట్రాన్స్పోర్ట్ చేసే దాంట్లో ఎప్పటికప్పుడు ట్రాక్లు మరమ్మత్తు చేస్తూ, వాగిన్లకి ఇబ్బంది లేకుండా ఎంత పనైనా కార్మికులు సమానంగా కొలతలు పెట్టుకొని భాగాలు పంచుకొని తమ ఇంటి పనిగా పనిచేస్తున్న కీలకమైన విభాగంలో కార్మికులకు ప్రభుత్వాలు మారిన పర్మినెంట్ లేకపోయిందన్నారు. కనీసం పనికి తగ్గ వేతనం ఇవ్వడం లేదన్నారు. ఇప్పటికైనా సింగరేణి అధికారులు ఈ కార్మికులకు స్కిల్డ్ వేతనాలు, ఇచ్చే విధంగా టెండర్లు మోడిఫై చేసి ఈ కార్మికులకు న్యాయం చేయాలని సింగరేణి, సివిల్ అధికారులను కోరారు. ఈ సమస్యలపై సింగరేణిలోని రైల్వే ట్రాక్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరూ ఐక్యంగా తమ హక్కులు సాధించుకునేందుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈనెల 16న మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో, గద్దల రాంబాబు, షేక్ యాకూబ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్టి యుసినీ విమర్శిస్తే సహించేది లేదు.

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

ఐఎన్టియుసిని, ఆ సంఘ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ను విమర్శించడం టీబీజీకేఎస్ నేత మిర్యాల రాజిరెడ్డికి తగదని ఐఎన్టియుసి ఇల్లందు ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ కార్మికుల చెందాల డబ్బుల కోసం జైలుకెళ్ళిన రాజిరెడ్డి ఐఎన్టియుసి, జనక్ ప్రసాద్ ను విమర్శించడం ఏమటని ప్రశ్నించారు. గతంలో నీకు, కేంగర్ల మల్లయ్యలకు మధ్య బల నిరూపణ జరిగినప్పుడు ఐఎన్టియుసి నేతల వద్దకు వెళ్లి బ్రతిమిలాడిన విషయం మర్చిపోయావా అని గుర్తు చేశారు. సింగరేణిలో నీవు వచ్చిన తర్వాత భారీగా అవినీతికి పాల్పడ్డావని, స్వయంగా అప్పటి బిఆర్ఎస్ ఎమ్మెల్యే సైతం తనకు మా పార్టీ, యూనియన్ కు ఎలాంటి సంబంధం లేదని పత్రిక ముఖంగా పేర్కొన లేదా అని ప్రశ్నించారు. సింగరేణిలో మెడికల్ బోర్డు దందాలో రూ. లక్షలను దండుకున్నాడని ఆరోపించారు. గత 10 ఏళ్ల కాలంలో నీ చేతకాని తనం వల్లనే సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగి నేడు సింగరేణి సంస్థ ఉనికి కోల్పోయే పరిస్థితుల్లోకి నెట్టివేయబడ్డదని ఆరోపించారు. సింగరేణి క్లర్క్ పోస్టులకు రూ. 10 నుంచి రూ. 20 లక్షలకు అమ్ముకున్నది నిజం కాదా అని సూటిగా ప్రశ్నించారు. తమ యూనియన్ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ గత 40 ఏళ్లుగా కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రధాన పాత్ర పోషించిన విషయం మర్చిపోవద్దన్నారు. గుర్తింపు సంఘ ఎన్నికల్లో టీబిజికెఎస్ ఓటమి తరువాత కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు నువ్వు ప్రయత్నాలు చేయలేదా అని ప్రశ్నించారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఐఎన్టియుసి, ఆ సంఘ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ను విమర్శిస్తే ఊరుకునేది లేదని, సరైన గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చరించారు.

## కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా చేసిన చట్టాలను రద్దు కొరకు పోరాడుదాం.

టేకులపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెంటర్లో జరుగు. టి యు సి ఐ. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహాసభను జయప్రదం చేయాలని. టి యు సి ఐ టేకులపల్లి ఏరియా కార్యదర్శి. జరుపుల సుందర్. కార్మికులకు పిలుపునిస్తూ. తను మాట్లాడుతూ. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు చెప్పిందొకటి. గెలిచాక చేసేది ఒకటి. కార్మిక చట్టాలను తుంగలో తొక్కి బడా పెట్టుబడిదారులకు ఉపయోగపడే చట్టాలను చేస్తున్నారని. అన్ని వర్గాల కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని వారు అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు కర్షకులకు చేస్తున్న వ్యతిరేక చట్టాలను తిప్పికొట్టేందుకు ఈ మహాసభ దోహదపడుతుందని వారన్నారు. మహాసభకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు అన్నారు. ఈ సందర్భంగా మహాసభ కరపత్రం ఈకార్యక్రమంలో మోటార్ వర్కర్స్ యూనియన్ (టి యు సి ఐ.) జిల్లా నాయకులు. గుగులోతు మదార్. నాయకులు. గాంధీ. రాజేష్. సాయి. శంకరతదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్బిఐ సర్వీస్ పాయింట్ ను ప్రారంభించిన కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్

టేకులపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:

టేకులపల్లి మండలం కొత్తతండ పంచాయతీ నందు బాణోత్ లక్ష్మణ్ నాయక్ నూతన మిని ఎస్బిఐ సర్వీస్ పాయింట్ ఓపెనింగ్ కు ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ హాజరై ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దేవా నాయక్, నాయకులు బాలకృష్ణ, వినయ్, ముచ్చ సుధాకర్, బండ్ల రజినీ , బండ్ల శ్రీనివాసరావు, జింకల రాజు, బన్సి లాల్, సర్దార్, సుఖ్యా, సరిరాం, రమేష్, మంజ్యా, సుదీప్ తదితరులు పాల్గొన్నారు.

## రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక



కామేపల్లి. ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి సమక్షంలో మండల కేంద్రమైన కామేపల్లికి చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ఆ పార్టీ ని వీడి కాంగ్రెస్ పార్టీలో సోమవారం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి సారద్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ఆకర్షితులై హస్తం పార్టీలో చేరారు. కండువా కప్పి పార్టీలోకి గోపాల్‌రెడ్డి వారిని ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఏనూటి రామనర్సయ్య, యనమాల కృష్ణ, గుడివాడ శ్రీనివాస్, భూక్యా శంకర్, బోడ కుమార్, ఎస్కె ఖాసీం, తోట రాము తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీలు నల్లమోతు లక్ష్మయ్య, దొడ్డిగర్ల సుందరం, మాజీ సర్పంచులు అజ్మీర రాందాస్ నాయక్, అజ్మీర అర్జున్, కాంగ్రెస్ నాయకులు బండి నర్సింహారావు, కొర్ర రాములు, భూక్యా సీతారాములు, భూక్యా సుమన్ నాయక్, పాపియా, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## ఊట్కూరు, గాదెపాడు ఆర్టీసీ బసుస్సు సర్వీసులు పునరుద్ధరణ ఫలించిన మంత్రి తుమ్మల కృషి



కామేపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :

కామేపల్లి మండలం ఊట్కూరు, గాదెపాడు ఆర్టీసీ బస్ సర్వీసులు ఎట్టకేలకు సోమవారం పునరుద్ధరణ అయ్యాయి. గత నెల రోజులుగా బస్ సర్వీసులు నిలిచిపోయాయి. దీంతో ప్రయాణీకులు, ప్రజలు, వ్యాపారులు, విద్యార్థులు, రైతులు తీవ్ర ఇక్కట్లకు గురైయ్యారు. నెల రోజులుగా బస్ సర్వీసులు లేక వారు పడరాని పాట్లు పడుతున్నా సంబంధిత ఆర్టీసీ అధికారులు పట్టించుకోకపోవడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. నిలిచిపోయిన బస్ సర్వీసులను తిరిగి యధాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఆందోలనలు కూడా నిర్వహించారు. నిలిచిపోయిన బస్ సర్వీసులు, అవస్థలు పడుతున్న ప్రజలు, ప్రయాణీకుల విషయాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యల దృష్టికి గ్రామ పెద్దలు ఏపూరి మహేంద్ర కుమార్, ఏపూరి పెద్దబాబు దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో వారు స్పందించి ఆర్టీసీ ఉన్నతాధికారులతో మాట్లాడి నిలిచిపోయిన బస్ సర్వీసులను తిరిగి ప్రారంభించేందుకు కృషి చేశారు. అదే విధంగా బస్ సర్వీసులను కొనసాగించాలని, గ్రామానికి చెందిన ఎంఎస్ఎస్, కామేపల్లి, ఊట్కూరు వాసులు, ప్రయాణీకులు కృషి చేశారు. దీంతో ఎట్టకేలకు నెలరోజులుగా నిలిచిపోయిన ఆర్టీసీ బస్ సర్వీసులు తిరిగి ప్రారంభం కావడం జరిగింది. బస్ సర్వీసుల కొనసాగింపుకు కృషి చేసిన ప్రతితి ఒక్కరికి ప్రయాణీకులు, ప్రజలు, రైతులు, విద్యార్థులు, వ్యాపారులు కృతజ్ఞతలు తెలిపారు.